News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :331 | ఖమ్మం | ఆదివారం జనవరి 11, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ప్రయాణమే పెద్ద పండగ





భాగ్యనగర వాసులు సంక్రాంతి పర్వదినాన్ని సొంతూ ళ్లలో జరుపుకొనేందుకు పయనమవడంతో దారుల న్నీ బారులు తీరాయి. పిల్లలకు పండగ సెలవులు, ఉద్యోగులకు రెండు రోజుల వారాంతపు సెలవులు కలిసి రావడంతో ఉదయం నుంచే పల్లెబాట పట్టారు. దీంతో బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు ప్రయాణికు లతో కిటకిటలాడాయి. హైదరాబాద్-విజయవాడ,

వివరాలు 2లో..

**నందిగామ వద్ద యాతన**

విజయవాడ జాతీయ రహదారిపై ఎన్టీఆర్ జిల్లా నందిగామ వద్ద భారీగా ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. నందిగామ వైజంక్షన్ వద్ద ఫ్లైఓవర్‌పై నిర్మిస్తుండటంతో వాహనాలను సర్వీస్ రోడ్లపైకి మళ్లించారు. వెహికల్ అండర్ పాస్ వంతెనకు అప్రోచ్ రోడ్లు నిర్మించకపోవటం, సర్వీస్ రోడ్డు అధ్వానంగా ఉండటంతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి.

# నేను సామాజిక వైద్యుడిని..



### ప్రజారోగ్య సంరక్షణకు అమిత ప్రాధాన్యమిస్తున్నా
### ఫెలోస్ ఇండియా సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి
### రోగుల నాడి పట్టడం మరవొద్దని వైద్యులకు సూచన

'నేను వైద్యుడిని కాదు. కానీ, సోషల్ డాక్టర్‌ని. సామాజిక రోగాలపై మాట్లాడతా. మీరంతా సమాజాన్ని ప్రభావితం చేసే ప్రత్యేక వర్గం. మీరు మా ప్రాణాలను కాపాడతారని మేమంతా బలంగా నమ్ముతాం. ఈ క్రమంలో మనుషులపై, సమాజంపై మీ బాధ్యతను ఎప్పటికీ మరచిపోవద్దు" అని వైద్యులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ హెచ్‌ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫెడరేషన్(ఐసీఆర్‌టీఎఫ్), మెడికవర్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఫెలోస్ ఇండియా-2026 సదస్సులో శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "ప్రజల

వివరాలు 2లో..



# అలా చేస్తే ట్రంప్‌కు కూడా మద్దతిస్తా

### ఉద్ధవ్ థాకరేతో పొత్తుపై రాజ్ థాకరే కీలక వ్యాఖ్యలు

- తనకు రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్న రాజ్ థాకరే
- లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎవరితోనైనా కలిసి నడుస్తానని వెల్లడి
- మరాఠీ అంశమే ఉద్ధవ్ థాకరేతో పొత్తుకు కారణమని స్పష్టీకరణ

వివరాలు 2లో..

# నాకు విషమిచ్చి చంపండి

## ఎందుకు ఇలా ఇబ్బంది పెడ్తుండ్రు

- నిప్పులా బతికిన నన్ను మానసికంగా హింసిస్తుండ్రు
- నా కొడుకు చనిపోయినప్పుడే కుంగిపోయాను
- నేను సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకుంటలె
- పుష్ప-2 ఎపిసోడ్ తర్వాత ఎవరినీ కలువడం లేదు
- చేతులెత్తి దండం పెడుతున్నా తప్పుడు వార్తలు రాయొద్దు
- ఐఏఎస్ ఆఫీసర్లనీ చూడకుండా రాస్తరా?
- డీజీపీతో గంటసేపు మాట్లాడా.. సమగ్ర విచారణ కోరాను
- కన్నీరు పెట్టిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



తెలంగాణ రోడ్లు,భవనాల శాఖా మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్య లు చేశారు. తనపై జరుగుతున్న ప్రచారా న్ని ఖండించారు. కోపం ఉంటే విషం ఇచ్చి చంపేయండంటూ భావోగ్వేద వ్యాఖ్యలు చేశారు. మహిళా ఐఎఎస్ లపై అసత్య ప్రచారం మానుకోవాలని పిలుపు నిచ్చారు. ఆరోపణల వెనుక నిజాలను తేల్చాలని డీజీపీని కోరినట్టు తెలిపారు. శనివారం ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు.

**వ్యూస్ కోసం వ్యక్తిత్వ హననం**

కొన్ని మీడియా సంస్థలు వ్యూస్ కోసం, రేటింగ్ కోసం ఇష్టానుసారం వార్తలు రాస్తున్నట్టు కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా ఐఏఎస్ అధికారులపైన అసత్య ప్రచారం చేయొద్దంటూ కోరారు. తన మీద కోపం తగ్గకపోతే విషం ఇచ్చి చంపండంటూ వ్యాఖ్యానించారు. మహిళా ఐఏఎస్ అధికారులకు కుటుంబాలు ఉంటాయని, వారి గురించి తప్పుడు వార్తలు ప్రచారం చేయకూడదని సూచించారు. ఐఏఎస్ లను మంత్రులు బదిలీ చేయరని, సీఎం బదిలీ చేస్తారని గుర్తు చేశారు. నల్గొండ మంత్రికి, మహిళా ఐఏఎస్ మధ్య సంబంధం అంటూ కొన్ని రోజులుగా మీడియాలో వస్తున్న ప్రచారన్ని కోమటిరెడ్డి ఖండించారు. ఐఏఎస్ లు చాలా కష్టపడి ఆ స్థాయికి వచ్చి ఉంటారని, అలాంటి వారిపై తప్పుడు ప్రచారం సరికాదని సూచించారు. సీఎంపైనా ఇలాంటి ప్రచారం చేశారని, ఆ ప్రచారం వెనుక ఎవరున్నారో తేల్చేందుకు డీజీపీని విచారణకు కోరామని కోమటిరెడ్డి పేర్కొన్నారు. రిపోర్టు వచ్చాక చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వివరాలు 2లో..

# తెలంగాణలో రాబోయే మూడు రోజులు వణుకుడే

## శీతల గాలులతో జనం అవస్థలు



రాష్ట్రంలో శీతల గాలులు ప్రజల్ని బెంబేలెత్తిస్తున్నాయి. రాత్రి నుంచి ఉదయం వరకు చలి పంజా విసురుతుంటే.. ఉదయం 8-11 గంటల మధ్య, తిరిగి సాయంత్రం 5-7 గంటల మధ్య శీతల గాలులు వణికిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు పలుచోట్ల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.9 డిగ్రీల సెల్సియస్, ఆదిలాబాద్ జిల్లా

వివరాలు 2లో..



## పిల్లలతో మాతృభాషలోనే మాట్లాడండి

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

జోధ్‌పుర్: స్వదేశీని, స్వభాషను ప్రోత్సహించేం దుకు ప్రజలు స్థానిక ఉత్పత్తులనే కొనుగోలు చేయాలని, మాతృభాషలోనే సంభాషించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. సమాజాన్ని, సంస్కృతిని, మతాన్ని పరిరక్షించేం దుకు భాషే కీలకమని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో ఎదుగుదల సాధించేందుకు ఏ భాషనైనా నేర్చుకోవచ్చని, ఇంట్లో పిల్లలతో మాట్లాడటానికి హిందీ, స్థానిక భాషలు వాడాలని చెప్పారు. తద్వారా పిల్లలను

వివరాలు 2లో..

# ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితి 4 శాతానికి పెంచాలి

- విద్య, వైద్యానికి సమీకరించే ఆర్థిక వనరులను రాష్ట్ర రుణపరిమితి నుంచి మినహాయించాలి
- పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా ప్రకటించాలి
- ఐఐఎం, నవోదయ విద్యాలయాలు కేటాయించాలి
- నిర్మలా సీతారామన్‌కు భట్టి విక్రమార్క వినతి



సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేస్తున్న రాష్ట్రాలకు ఆర్థిక వెసులుబాటు కల్పించేలా ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితిని 3.5 శాతం నుంచి 4 శాతానికి పెంచాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కేంద్రానికి విజ్ఞప్తిచేశారు. మూలధన వ్యయం కోసం రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీలేని రుణాలను గ్రాంట్లుగా మార్చడంతోపాటు, ప్రస్తుతం ఇస్తున్న సాయాన్ని రెట్టింపుచేయాలని కోరారు. బడ్జెట్ ముందస్తు కసరత్తులో భాగంగా కేంద్ర ఆర్థిక మంత్రి


వివరాలు 2లో..

# ఇడి దాడుల పై మమతా బెనర్జీ ప్రభుత్వం కేవియట్ పిటిషన్



కోల్‌కతా : ఐప్యాక్ పై ఇడి దాడుల పై పశ్చిమబెంగాల్ ప్రభుత్వం శనివారం సుప్రీం కోర్టు లో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. తమ వాదనలు వినకుండా ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయకూడదని పిటిషన్‌లో కోరింది. కోట్లాది రూపాయిల బొగ్గు స్కామ్ కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఇడి గురువారం కోల్‌కతా లోని ఐప్యాక్, దాని డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసంలో సోదాలు జరిపిన సంగతి తెలిసిందే. ఇడి దాడుల పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మండి పడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థ నిబంధనలు అతిక్రమించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సోదాలు చేపడుతుండగా ఐప్యాక్ కార్యాలయం లోకి ప్రవేశించిన మమతా బెనర్జీ డాక్యుమెంట్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు సహా కీలక ఆధారాలను తీసుకువెళ్లినట్లు ఇడి ఆరోపించింది. మమతా బెనర్జీ పై సిబిఐ దర్యాప్తు కోరుతూ శుక్రవారం కోల్‌కతా హైకోర్టునను ఆశ్రయించింది. ప్రతీక్ జైన్ నివాసం పై జరిగిన దాడిలో పోలీసుల సాయంతో ఆమె ఇడి కస్టడీ నుండి నేరారోపణ పత్రాలను తీసుకువెళ్లారని పిటిషన్‌లో పేర్కొంది. ఈ పిటిషన్ పై మమతా బెనర్జీ ప్రభుత్వం శనివారం సుప్రీం కోర్టులో కేవియట్ దాఖలు చేసింది.





# అయోధ్యలో భద్రతా వైఫల్యం కశ్మీర్ ముస్లిం నిర్బంధం..

అయోధ్య, జనవరి 10: అయోధ్య రామాలయం క్లాంప్లెక్స్‌లో భద్రతా వైఫల్యం చోటు చేసుకుంది. కాంప్లెక్స్ ఆవరణలో నమాజ్ చేసేందుకు ప్రయత్నించిన కశ్మీర్ వ్యక్తిని భద్రతా సిబ్బంది శనివారంనాడు అదుపు లోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కాంప్లెక్స్ లోని దక్షిణ గోడల ప్రాంతం వద్ద ఉన్న సీతాదేవి వంటగది సమీపంలో ఆ వ్యక్తి నమాజ్ కు ప్రయత్నించినట్టు సమాచారం. కశ్మీరీ సంప్రదాయ దుస్తులు ధరించిన వ్యక్తి గేట్ డీ1 ద్వారా రామాలయం లోకి ప్రవేశించాడు. అతనిని కశ్మీర్ లోని షోపియాన్ నివాసి అహ్మద్ షేక్ గా గుర్తించారు. అతన్ని ఆపేందుకు ప్రయత్నించగా ఒక మతానికి చెందిన వ్యక్తుల సపోర్ట్ కోరుతూ నినాదాలు చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం అతన్ని భద్రతా సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. కాగా,

వివరాలు 2లో..

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక
ఆదివారం | తెలంగాణ
11 జనవరి 2026
cknews@gmail.com
GENERAL NEWS
Follow: @cknews

# ప్రయాణమే పెద్ద పండగ

హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారుల్లో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. శుక్ర, శనివారాల్లో సుమారు 3 లక్షల మంది సొంతూళ్లకు వెళ్లినట్లు పోలీసుల అంచనా. పలు సిటీ సర్వీసులను విజయవాడ, వరంగల్, వికారాబాద్ తదితర జిల్లాలకు కేటాయించారు. దీంతో నగరవాసులు సరిపడా బస్సులు లేక ఇబ్బందులుపడ్డారు. బస్సుల సమాచారం తెలుసుకునేందుకు ఆర్టీసీ 'గమ్యం' యాప్‌ను లక్షల మంది వినియోగిస్తున్నారు. అయితే సంక్రాంతి వంటి కీలక సమయంలో ఈ యాప్ మొరాయించడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎంత ప్రయత్నించినా 'నో సిటీ సర్వీస్' అనే ఎర్రర్ రావడంతో అసహనం వ్యక్తం చేశారు.

**'క్యూ'.. చుక్.. చుక్.. రైలు**

శనివారం ఫలక్‌నుమా, విశాఖ, గోదావరి, శాతవాహన ఎక్స్‌ప్రెస్‌లతోపాటు అన్ని ప్రధాన రైళ్లలో ఇసుకేస్తే రాలనంతగా ప్రయాణికుల రద్దీ నెలకొంది. దీంతో రైల్వేస్టేషన్‌లో ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపడుతున్నారు.

**హైదరాబాద్-విజయవాడ హైవేపై కిటకిట**

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై రద్దీని చూస్తే భాగ్యనగరం ఖాళీ అవుతోందా అన్నట్టుంది. నాలుగైదు రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పరిధిలోని పంతంగి టోల్‌ప్లాజా నుంచి శుక్రవారం రాత్రి 12 నుంచి శనివారం ఉదయం 8 గంటల వరకు దాదాపు 21 వేలు, శనివారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు 22 వేల వరకు వాహనాలు విజయవాడ వైపు ప్రయాణించినట్లు సిబ్బంది చెప్పారు. ఈ లెక్కన గంటకు సుమారు 2,700 వాహనాలు వెళ్తున్నాయి. సాధారణ రోజుల్లో రెండు వైపులా కలిపి దాదాపు 40 వేల వాహనాలు వెళ్తాయి. గతేడాది ఎదురైన రద్దీ అనుభవాల దృష్ట్యా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు, అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. చిట్యాలలో పనులు చేస్తున్న దారిపై ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి దానిపై నుంచి వాహనాలను పంపిస్తున్నారు. విశాఖపట్నం, రాజమహేంద్రవరం వైపు వెళ్లాల్సిన వాహనాలను సూర్యాపేట మండలం టేకుమట్లలోని సూర్యాపేట-ఖమ్మం 365బీబీ హైవే వైపు మళ్లించారు. సూర్యాపేట ఎస్పీ నరసింహ, డీఎస్పీ ప్రసన్నకుమార్ డ్రోన్ కెమెరాతో రహదారిపై వాహనాల వేగాన్ని, రద్దీని పర్యవేక్షిస్తున్నారు. సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని ఎస్పీ నరసింహ.. గులాబీ పువ్వులు ఇచ్చి వాహనదారులకు శుభాకాంక్షలు చెప్పారు.

**1033కి ఫోన్ చేస్తే తక్షణ పరిష్కారం**

సంక్రాంతి సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి రద్దీగా మారింది. ఈ మార్గంలో ప్రయాణించే సమయంలో వాహనం అకస్మాత్తుగా ఆగిపోయినా, రోడ్డు ప్రమాదం జరిగినా, ఇంధనం అయిపోయినా, టైరు పంక్చరైనా వెంటనే 1033 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేస్తే పరిష్కారం లభిస్తుంది. రోడ్డు ప్రమాదం జరిగితే వెంటనే ఘటనాస్థలికి అంబులెన్సును పంపించి క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలిస్తారు. రోడ్డుపై అడ్డంగా వాహనం నిలిచిపోతే క్రేన్ సాయంతో పక్కకు తరలిస్తారు. మార్గం మధ్యలో వాహనంలో ఇంధనం అయిపోతే పెట్రోలింగ్ వాహన సిబ్బంది 5 లీటర్ల పెట్రోల్ లేదా డీజిల్ తెచ్చి ఇస్తారు. ఇంధనం ధరను వాహనదారుడు చెల్లించాల్సి ఉంటుంది. వాహనం టైరు పంక్చరైనా సిబ్బంది సహాయసహకారాలు అందిస్తారు. ఈ సేవలన్నీ ఉచితంగానే లభిస్తాయి. వాహనదారుడు 1033కు ఫోన్ చేసిన 20-25 నిమిషాల్లోపే ఘటనా స్థలికి పెట్రోలింగ్, రెస్క్యూ సిబ్బంది చేరుకుని సమస్యను పరిష్కరిస్తారు. ఈ టోల్ ఫ్రీ నంబరు 24 గంటలూ అందుబాటులో ఉంటుంది.

**విమాన టికెట్లకూ రెక్కలు**

ప్రయాణికుల రద్దీని చూసి విమానయాన సంస్థలూ ఈ నెల 11 నుంచి 14 వరకు టికెట్ ధరలను ఒక్కసారిగా మూడింతలు పెంచేశాయి. ముఖ్యంగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి విజయవాడ, విశాఖ, తిరుపతికి వెళ్లే విమానాల టికెట్ల ధరలు భారీగా పెరిగాయి. సాధారణ రోజుల్లో విజయవాడ, వైజాగ్‌లకు రూ.2,500 నుంచి రూ.3,500 మధ్య ఉంటుండగా.. ఆదివారం ధర రూ.9 వేలు ఉంది. తిరుగు ప్రయాణంలోనూ ఇదే తరహాలో రేట్లు కనిపిస్తున్నాయి.

# నాకు విషమిచ్చి చంపండి

- మొదటి పేజి తరువాయి

**సినీ ఇండస్ట్రీ గురించి పట్టించుకోవట్లేదు**

సినిమా ఇండస్ట్రీ గురించి హాట్ కామెంట్స్ చేశారు మంత్రి.. సినీ ఇండస్ట్రీ గురించి తాను పట్టించుకోవడం మానేశానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన కామెంట్స్ చేశారు.. 'పుష్ప-2 సినిమా తర్వాత బెనిఫిట్ షోలకు, టికెట్ రేట్లు పెంచాలని నా దగ్గరకు రావొద్దని అప్పుడే చెప్పానన్నారు.. గతంలో రిలీజైన, ఇప్పుడు రిలీజ్ కాబోయే సినిమాల ఫైల్స్ కూడా నా దగ్గరకు రాలేదు. అప్లికేషన్ కూడా పెట్టొద్దని చెప్పడంతో నన్ను ఎవరూ కలవట్లేదు' అని కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

**అప్పుడే సగం చనిపోయా**

తన కొడుకు చనిపోయినప్పుడే సగం చనిపోయానని కోమటిరెడ్డి అన్నారు. ఆ తర్వాత సేవాకార్యక్రమాలు చేస్తూ .. రాజకీయాల కంటే ప్రజాసేవకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాని కోమటిరెడ్డి తెలిపారు. మహిళా ఐఏఎస్ ల ఆత్మగౌరవం దెబ్బతీయొద్దని కోరారు. సినిమా ఇండస్ట్రీ గురించి కూడా తాను పట్టించుకోవడం లేదని, బెన్ఫిట్షోల కోసం, టికెట్ రేట్ల పెంపుకోసం తనవద్దకు రావొద్దని సూచించానని, ఇప్పుడు సినిమా వారు తన వద్దకు రావడంలేదని అన్నారు. తప్పు చేసిన వారిని దేవుడు శిక్షిస్తాడని, రాజకీయాల్లో విమర్శలు ఉండొచ్చు కానీ వ్యక్తిగత పరువుకు భంగం కలిగించే ప్రచారం చేయకూడదన్నారు. ప్రతి ఒక్కరికి కుటుంబం ఉంటుందని, ఆధారం లేని వార్తలు ప్రచారం చేసి వారి కుటుంబాలను బజారుకీడ్చొద్దని కోరారు. దీనంతటిపై విచారణ జరపాలని ముఖ్యమంత్రిని కోరుతానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

# అలా చేస్తే ట్రంప్‌కు కూడా మద్దతిస్తా

మహారాష్ట్ర, మరాఠీ భాషాభివృద్ధికి సహకరిస్తే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సైతం మద్దతు ఇవ్వడానికి వెనుకాడబోనని మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ థాకరే స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు తనకు ముఖ్యమని ఆయన ఉద్ఘాటించారు. దాదాపు ఇరవై సంవత్సరాల తర్వాత బీఎంసీ ఎన్నికల కోసం ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన (యూబీటీ), ఎంఎన్ఎస్ కలిసి పనిచేయనున్నాయి. ఈ నేపథ్యంలో రాజ్ థాకరే ఆంగ్ల మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, మరాఠీ ప్రజల సంక్షేమం, మరాఠీ భాష పరిరక్షణ, బలమైన మహారాష్ట్ర అనే అంశాలు తనకు అత్యంత ముఖ్యమైనవని పేర్కొన్నారు. ఈ లక్ష్యాలను సాధించడానికి ఎవరితోనైనా కలిసి పనిచేస్తామని ఆయన అన్నారు. మరాఠీని శాస్త్రీయ భాషగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, భాష పరిరక్షణ, అభివృద్ధి కోసం ఎలాంటి ఆర్థిక సహాయం అందించడం లేదని ఆయన విమర్శించారు. ఉద్ధవ్ థాకరే పార్టీతో పొత్తు గురించి స్పందిస్తూ, మరాఠీ అంశమే తమ మధ్య పొత్తుకు ప్రధాన కారణమని రాజ్ థాకరే వెల్లడించారు. మహారాష్ట్రను బలోపేతం చేయడానికి ట్రంప్ వంటి వ్యక్తికి కూడా మద్దతు ఇవ్వడానికి తాను సంకోచించనని ఆయన నొక్కి చెప్పారు. ఎన్నికలల్లో ఓడిపోయినప్పటికీ, మరాఠీ గుర్తింపు కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉన్నానని ఆయన తెలిపారు. బాల్ ఠాక్రే అందించిన విలువలకు కట్టుబడి ఉన్నానని, తనను 'కట్టర్ మరాఠీ' అని పిలుస్తారని, ఆ విషయంలో తాను ఎప్పటికీ వెనక్కి తగ్గబోనని రాజ్ థాకరే తేల్చి చెప్పారు.

# నేను సామాజిక వైద్యుడిని..

- మొదటి పేజి తరువాయి

ఆరోగ్య సంరక్షణకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. వైద్యారోగ్య రంగాల అభివృద్ధికి ఉత్తమ పాలసీల కోసం వైద్యులతో కలిసి పనిచేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్‌కేర్ ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచమంతా ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వైపు వేగంగా పరుగులు తీస్తోంది. మీరు కూడా అధునాతన సాంకేతికతను సొంతం చేసుకోవాలి. అదే సమయంలో రోగుల నాడిని పట్టుకోవడం విస్మరించొద్దు. ప్రస్తుతం గుండె జబ్బులు పెరుగుతున్నాయి. వీటిని అరికట్టేందుకు మనమందరం కలిసి కృషి చేయాలి.

విద్యార్థులకు సీపీఆర్ నేర్పించేందుకు వైద్యులు స్వచ్ఛందంగా ముందుకొస్తే ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చు. ఇలాంటి సదస్సులు హైదరాబాద్‌లో జరగడం నాకెంతో గర్వంగా ఉంది. మీరంతా విజయవంతమైన కార్డియాలజిస్టులు. అయినా ఎప్పటికప్పుడు మీ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడానికి ఇలాంటి సదస్సులు బాగా ఉపయోగపడతాయి. నిరంతరం నేర్చుకోవడమే అతిపెద్ద విజయ రహస్యం. కొత్త విషయాలను తెలుసుకోవడం, నైపుణ్యాన్ని పెంచుకోవడం మానేస్తే కెరీర్‌కు ముగింపు పలికినట్లే' అని సీఎం స్పష్టంచేశారు. ఈ సదస్సులో భాగంగా క్లిష్టమైన కరోనరీ యాంజియోప్లాస్టీలు, ఆధునిక వాల్వులర్ ప్రొసీజర్లు, కొత్త వైద్య పరికరాలు, భవిష్యత్ కార్డియాలజీపై వైద్యులు ప్రత్యేక చర్చ నిర్వహించారు. సదస్సులో మెడికవర్ సీఎండీ డాక్టర్ అనిల్‌కృష్ణ, ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టర్ ఎన్.ప్రతాప్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ శరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఆర్‌బీఎం పరిమితి 4 శాతానికి పెంచాలి

- మొదటి పేజి తరువాయి

నిర్మలాసీతారామన్ శనివారం ఇక్కడ నిర్వహించిన రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొని తెలంగాణ ప్రభుత్వ డిమాండ్లు వినిపించారు. "2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నా. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1% ఉంది. దీన్ని 10 శాతానికి పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారు. ఈ క్రమంలో తెలంగాణలో మౌలిక సదుపాయాల కల్పనపై పెట్టుబడుల రేటును 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది. ఈ వెసులుబాటు కల్పించడానికి రాష్ట్రాల ఆర్థికలోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి. రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చడంతోపాటు ప్రస్తుత సహాయాన్ని రెట్టింపు చేయాలి" అని కోరారు.

**కేంద్ర మంత్రికి భట్టి విన్నవించిన అంశాలివీ..**

రాష్ట్ర ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటుచేయడంతోపాటు, అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, వైద్య కళాశాలలను నెలకొల్పుతున్నందున విద్య, వైద్య రంగాలకోసం సేకరించే ఆర్థిక వనరులను ఎఫ్ఆర్‌బీఎం నుంచి మినహాయించాలి.

కేంద్రం 20 శాతం కంటే ఎక్కువగా రాష్ట్ర, ఉమ్మడి జాబితాల్లోని అంశాలపైనే ఖర్చు చేస్తోంది. ఇలా ఖర్చు చేస్తున్న దాంట్లో 25 శాతం తగ్గించి, తద్వారా మిగిలే రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలి.

సెస్‌లు, సర్‌ఛార్జీల ద్వారా కేంద్రానికి దాదాపు 20% ఆదాయం వస్తోంది. ఈ ఆదాయాన్ని పన్నుల్లో చూపకపోవడంవల్ల అందులో వాటా రాష్ట్రాలకు రావడంలేదు. దీనివల్ల ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం రాష్ట్రాలకు రావాల్సిన 41 శాతం వాటాకు బదులు 30 శాతమే అందుతోంది. ఈ లోపాన్ని సరిదిద్దడానికి రూ.1.55 లక్షల కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించి, రాష్ట్రాలకు అందించాలి. లేదంటే ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు పంపిణీచేయాలి.

**ఉపాధిలో అదనపు భారాన్ని కేంద్రమే భరించాలి**

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్రం తెచ్చిన వీబీజీరాంజీ చట్టంవల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వాటా 90:10 నుంచి 60:40కి మారింది. దీనివల్ల రాష్ట్రాలపై ఆర్థికభారం పెరిగిపోతుంది. సాధారణ కేటాయింపులకు మించి పనిదినాలు పెరిగితే ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే మోయాల్సి వస్తుంది. ఇది డిమాండ్‌కు తగ్గట్టు పని కల్పించడానికి తీవ్ర ఇబ్బందిగా మారుతుంది. మూలధన వ్యయానికి అవసరమైన నిధులు తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఈ అదనపు భారాన్ని కేంద్రమే భరించాలి.

**వీటిని మంజూరు చేయండి**

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి.

తెలంగాణకు సెమీకండక్టర్ ప్రాజెక్టు, ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ మంజూరుచేయాలి. ఇందుకోసం రంగారెడ్డి జిల్లా తాటిపర్తిలో భూమి సిద్ధంగా ఉంది.

మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు రూ.14,100 కోట్లు, రేడియల్ రోడ్లకు రూ.45,000 కోట్లు, హైదరాబాద్ నుంచి ఫ్యూచర్ సిటీ మీదుగా అమరావతికి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి రూ.17 వేల కోట్లు మంజూరు చేయాలి. వికారాబాద్ నుంచి కృష్ణా వరకు కొత్త రైల్వేలైన్ కోసం రూ.2,677 కోట్లు, హైదరాబాద్- చెన్నై హైస్పీడ్ రైల్‌కారిడార్ నిర్మాణానికి రూ.17,212 కోట్ల ప్రాజెక్టులను సానుకూలంగా పరిగణనలోకి తీసుకోవాలి.

తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలి.

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి.

హైదరాబాద్‌లో ఐఐఎం, జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలి.

పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలకు విమానాశ్రయాలు మంజూరు చేయాలి.

16వ ఆర్థికసంఘం సిఫార్సులను యథతథంగా ఆమోదించండి

15వ ఆర్థికసంఘం.. రాష్ట్రాల వారీగా చేసిన ప్రత్యేక సిఫార్సుల అమలును కేంద్ర ప్రభుత్వం తొలిసారి విస్మరించింది. దానివల్ల తెలంగాణ స్టేట్‌స్పెసిఫిక్ గ్రాంట్లు రూ.2,362 కోట్లు, సెక్టార్ స్పెసిఫిక్‌గ్రాంట్లు రూ.3,024 కోట్ల మేర కోల్పోయింది. ఇప్పుడు 16వ ఆర్థికసంఘం రాష్ట్రాలకు ప్రత్యేకంగా చేసిన సిఫార్సుల ఆమోదంలో అలాంటి తప్పుచేయకుండా యథతథంగా అమలుచేయాలి.

## అయోధ్యలో భద్రతా వైఫల్యం

# కశ్మీర్ ముస్లిం నిర్బంధం..

-మొదటిపేజీ తరువాయి

ఈ ఘటన పై జిల్లా యంత్రాంగం ఇంతవరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. రామాలయం ట్రస్టు సైతం వెంటనే స్పందించలేదు. మరో వైపు రామాలయానికి 15 కిలో మీటర్ల లోపు నాన్-వెజిటేరియన్ ఆహారాన్ని సరఫరా చేయరాదంటూ జిల్లా యంత్రాంగం శుక్రవారం నాడు ఒక అధికారిక ప్రకటన జారీచేసింది. అతిథులకు నాన్-వెజిటేరియన్ ఆహారం, ఆల్కహాలిక్ డ్రింకులు సరఫరా చేయరాదని హోటళ్లు, వసతి గృహాలకు హెచ్చరికలు జారీచేసింది. ఆన్‌లైన్ ఆర్డర్ ఇచ్చిన టూరిస్టులకు నాన్‌వెజ్ సరఫరా చేస్తున్నట్టు తమకు సమాచారం అందడంతో రామాలయం, సమీప ప్రాంతాల్లో ఆన్‌లైన్ డెలివరీ పై నిషేధం విధించామని అసిస్టెంట్ ఫుడ్ కమిషనర్ మాణిక్ చంద్ర సింగ్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అమరావతి పై జగన్ ప్రశ్నలు అవే సజ్జల

-మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో జగన్ ప్రశ్నించిన అంశాలను ప్రభుత్వమే పరిగణించకపోవడం పై సజ్జల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సజ్జల అభిప్రాయం ప్రకారం, అమరావతి ప్రాజెక్ట్ విషయంలో నిర్దిష్ట సమాధానాలు రాలేకపోవడం ప్రజల్లో అవిశ్వాసాన్ని పెంచుతుంది. ఆయన జగన్ ను తప్పుగా వివరిస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం అమరావతిని రాజధాని పేరుతో మించిన విమర్శలు చేస్తున్నారు అని సజ్జల రామకృష్ణా రెడ్డి ర్కొన్నారు.

# రాజధాని పై బురదజల్లే ప్రయత్నం సజ్జల పై మంత్రి నారాయణ ఫైర్

-మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వ నిర్వాకం తోనే అమరావతి పనులు ఆలస్యంగా ప్రారంభమయ్యాయని విమర్శలు గుప్పించారు. అమరావతి నిర్మాణ పనులకు పారదర్శకంగా టెండర్లు పిలిచామని స్పష్టం చేశారు. రాజధాని పై బురద జల్లే ఉద్దేశంతో అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సెక్రటేరియట్‌లో కేవలం మంత్రులు, వారి శాఖలు, అధికారులు మాత్రమే ఉండేలా నిర్మించారన్నారు. కానీ అమరావతిలో నిర్మించే సెక్రటేరియట్‌లో మంత్రులు, సిబ్బంది, హెచ్‌వోడీలు, ఇతర కార్పొరేషన్లు అన్నీ ఒకేచోట ఉండేలా నిర్మిస్తున్నామని వివరించారు. ప్రజలకు పాలన దగ్గరగా ఉండే విధంగా అన్ని నిర్మాణాలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాజధాని పై మాట్లాడే ముందు జగన్ స్టడీ చేసి మాట్లాడాలని మంత్రి నారాయణ హితవు పలికారు.

# పిల్లలతో మాతృభాషలోనే మాట్లాడండి

-మొదటిపేజీ తరువాయి

వారి మూలాలతో జతచేసినట్లవుతుందన్నారు. స్వదేశీ, స్వభాషల ద్వారానే భారత్ ఆత్మనిర్భరత సాధించగలదన్నారు. శనివారం జోధ్‌పుర్‌లో మహేశ్వరీ సామాజిక వర్గ ప్రపంచ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. 'మీరు మీ పిల్లలతో మీ భాషలో మాట్లాడితే వారికి తమ చరిత్రతో తమ రాష్ట్రంతో అనుబంధం ఏర్పడుతుంది. ప్రతి సామాజిక వర్గం తమలోని పేదల అభివృద్ధికి పాటుపడితే దేశంలోని పేదలందరికీ రక్షణ లభిస్తుంది' అని చెప్పారు. మన సామాజిక వర్గాలు సంకుచితత్వానికి కాకుండా ఐక్యతకు ప్రతీకలని చెప్పారు.

# సీఎం చంద్రబాబును కలిసిన ప్రకృతి వైద్య నిపుణుడు మంతెన



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకృతి వైద్య సలహాదారుగా ఇటీవల నియమితులైన ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు శనివారం నాడు సతీసమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిసిన ఆయన, తనకు సలహాదారుగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంతెన సత్యనారాయణ రాజుకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రకృతి వైద్య రంగంలో డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజుకున్న అనుభవాన్ని వినియోగించుకోవాలని భావించిన ప్రభుత్వం, ఆయన్ను రాష్ట్ర ప్రభుత్వానికి ప్రకృతి వైద్య సలహాదారుగా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ డిసెంబర్ 29న అధికారికంగా ఉత్తర్వులు (జీవో) జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, డాక్టర్ రాజు రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు.రాష్ట్రంలో యోగా, ప్రకృతి వైద్యానికి సంబంధించిన విధానాలపై ప్రభుత్వానికి డాక్టర్ రాజు సలహాలు, సూచనలు అందించనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రకృతి సిద్ధమైన ఆహారపు అలవాట్లు, ఆరోగ్యకరమైన జీవనశైలిపై విస్తృతంగా ప్రచారం చేస్తూ మంతెన సత్యనారాయణ రాజు విశేష ప్రజాదరణ పొందారు. ఆయన అమరావతి సమీపంలో 'మంతెన ఆరోగ్యాలయం' పేరుతో ప్రకృతి చికిత్సాలయం, పరిశోధన కేంద్రాన్ని కూడా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

# తెలంగాణలో రాబోయే మూడు రోజులు వణుకుడే

- మొదటి పేజి తరువాయి

భీంపూర్‌లో 7 డిగ్రీల సెల్సియస్ ఉండగా.. 12 జిల్లాల్లో 10 డిగ్రీల లోపు, ఎనిమిది జిల్లాల్లో 10.1-11 మధ్య, మిగిలిన జిల్లాల్లో 11.1-14 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. రాష్ట్రం వైపు తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి దిగువ స్థాయి గాలులు వీస్తుండటంతో రానున్న మూడు రోజుల్లో చలితో పాటు 11 నుంచి 15 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు ఉంటాయని వాతావరణశాఖ తెలిపింది.

## ఇందిరమ్మ గృహానికి స్లాప్ నిర్మించే కార్యక్రమంలో పాల్గొన్న, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు & నాయకులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**
చింతకాని మండలపరిధిలోని చిన్నమండవ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టఆత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ గృహనికి, స్లాప్ పోయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో లబ్దిదారి మొగిలి రాధ , మరియు వారి కుటుంబసభ్యులు, గ్రామ కాంగ్రెస్ వార్డ్ మెంబర్లు పర్చగాని వెంకట్రాములు (గ్రామ శాఖ అధ్యక్షులు), కాశీమాల కిరణ్ కుమార్ , గుండ్ల అనిల్ మరియు చర్చి పాస్టర్ దానేలు అయ్యగారుఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు ...

## మేరీ ఇమాక్యులేట్ హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :** వైరా శాంతి నగర్ నందు మేరీ ఇమాక్యులేట్ స్కూల్ ఆవరణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వం వారు స్కూల్స్ కి సెలవులు ప్రకటించడం వలన మేరీ ఇమాక్యులేట్
స్కూల్ లో ముందుగా సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా
నిర్వహించిన కార్యక్రమం లో భోగి మంట వేసి,చిన్నారులకు బోగిపండ్లు పోసి, ముగ్గుల పోటీలు మరియు పారంగుల పోటీ లు నిర్వంచడం జరిగింది ఈ కార్యక్రమం లో
ఈ కార్యక్రమంలో... స్కూల్ ప్రిన్సిపల్, కరెస్పాండెంట్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.


## నాగులవంచలో ఘనంగా రక్తదాన శిబిరం. .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి పుట్టినరోజు సందర్భంగా బిజెపి కార్యకర్తలు, సహచరులు మరియు శ్రేయోభిలాషులు రక్తదాన శిబిరాన్ని నాగులవంచ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగులవంచ గ్రామపంచాయతీ సర్పంచ్ నారాగని రాంబాయి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొండా గోపి మాట్లాడుతూ 25 మంది రక్తదానం చేశారని, కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం పుట్టినరోజు నాడు పేదలకు నిత్యవసర సరుకులు అందిస్తున్నామని, ఈ సంవత్సరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి దాదాపుగా 25 మంది రక్తదానం చేయడం సంతోషకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ అంబటి శాంతయ్య,సామినేని అప్పారావు, ఆలస్యం రవి, రౌతు అప్పారావు, కందరు పోయిన కొండలరావు , అంబటి సైదేశ్వర రావు, వంకాయలపాటి త్రివేణి, వంకాయలపాటి శివ, సామినేని బాబురావు, అంబటి లచ్చయ్య,కోపూరి నవీన్,కాసాని బుచ్చిబాబు, అన్న పోగు తిరుపతిరావు, అంబేద్కర్ నాగరాజు యువకులు తదితరులు పాల్గొన్నారు. బిజెపి నాయకులు కోరిపల్లి శ్రీను, ప్రధాన కార్యదర్శి మంగయ్య, అనగాని రామారావు, సత్యనారాయణ, పామర్తి శ్రీను సత్తెనపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ జడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్స్ ఉన్నందున

- పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ కి వినతిపత్రం అందజేత.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 10.** భువనగిరి: జిల్లాలో మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ల ఉన్నందున పోలీస్ పికెట్ల ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ను కోరడం జరిగింది ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు రాచకొండ కమిషనరేట్ నుండి యాదాద్రి జిల్లాకు ఎస్పీ హోదా వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ గారికి సన్మానించడం జరిగింది బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య , బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, వారు మాట్లాడుతూ
భువనగిరి జిల్లాలో మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్లు జరగనున్నాయి. ఈ ఎలక్షన్లు శాంతియుతంగా, న్యాయంగా జరిగేలా చేయడానికి మీ పోలీస్ శక్తి అవసరం. కాబట్టి, మున్సిపల్ కేంద్రంలో గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి శాంతియుతంగా ప్రజాస్వామ్యంగా ఎలక్షన్లు జరపాలని కోరడం జరిగింది
1) పోలీస్ పికెట్ల ఏర్పాటు: భువనగిరి జిల్లా పరిధిలోని మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ సంబంధిత ప్రాంతాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలి. ఇవి 24 గంటల పాటు పనిచేసేలా చూడాలి.
2) ప్రజల భయాందోళన నివారణకై: గ్రామాలలో ప్రజలు భయం లేకుండా, సజావుగా ఎలక్షన్లలో పాల్గొనేలా ప్యాట్రోలింగ్ పెంచి అన్ని చర్యలు తీసుకోవాలి.
3) కుల, రాజకీయ ఆధిపత్య నియంత్రణ: గ్రామాలు, మున్సిపల్ ప్రాంతాలలో కుల, రాజకీయ ఆధిపత్యాలు ఎక్కువగా ఉన్నందున, వాటిని నియంత్రించి ఆధిపత్య రాజకీయాలకు గట్టి అడ్డుకట్ట వేయాలి.
4) స్వేచ్ఛా ఓటు హక్కు: ప్రజలు తమ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని అవరోధాలను తొలగించి, పూర్తి రక్షణ కల్పించాలి.
ప్రజాసేవపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఎలక్షన్ లో పాల్గొనే విధంగా ధైర్యంని కల్పించాలి
నామినేషన్ వెయ్యకుండా కిడ్నాప్లు చేస్తామని బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
5) మందు, డబ్బు పంపిణీ నివారణ: ఎలక్షన్ల సమయంలో ఓట్ల కోసం మందు, డబ్బు పంచే చర్యలకు గట్టి అడ్డుకట్ట వేయాలి. సమాచారం తెలిసిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
6) ఎస్సీ, ఎస్టీ, బీసీ అగ్రవర్ణ పేదలపై దాడులు జరగకుండ అడ్డుకోవాలి. జిల్లా ఎస్పీ గారిని కోరడం జరిగింది ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండబోయిన సురేష్, బీసీ యువజన సంఘం ఉమ్మడిజిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, అనిల్, తదితరులు పాల్గొన్నారు

## జన్ను థామస్ మెమోరియల్ 3వ వర్ధంతి సందర్భంగా వన్ డే టోర్నమెంట్ కోమటిపల్లి





**సీకే న్యూస్ శనివారం 10 హనుమకొండ జిల్లా ధర్మసాగర్, మండలం ప్రతినిధి కమలాకర్:**
స్థానిక కోమటిపల్లి క్రికెట్ గ్రౌండ్ లో నిర్వహించగా హ టోర్నమెంట్ లో 4 టీమ్ లు తలపడగా మొదటి బహుమతి ధర్మసాగర్ పుట్ట ప్రశాంత్ కెప్టెన్ ఆధ్వర్యంలో పది వెయ్యిల రూపాయలు , ట్రోఫీ ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలీయా, పుట్ట సుధాకర్ చేతుల మీదిగా ధర్మసాగర్ టీమ్ కి అందచేశారు, రన్నరప్ గా జన్ను మార్టిన్ టీమ్ నిలిచారు,
ఈ కార్యక్రమం లో ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలీయా, పుట్ట సుధాకర్ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు గంగారపు శ్రీనివాస్, పుట్ట ప్రదీప్ కుమార్, పుట్ట ప్రశాంత్ బొడ్డు ప్రభుదేవ్, పుట్ట చైతన్య,గబ్బేట ఆగస్టిన్ మోరపల్లి రఘుపతి రెడ్డి, మనోజ్,బొడ్డు క్రాంతి రాణదేవ్ గబ్బేట సందీప్ నక్క సిద్దు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి



- కార్పొరేషన్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి
- ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి: కాపు సీతాలక్ష్మి

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 10,** కార్పొరేషన్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కమిషనర్ సుజాతను కోరారు. శనివారం కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతినెల 4వ తేదీ లోపు పారిశుద్ధ్య కార్మికులకు గౌరవ వేతనం చెల్లించాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వంలో పురపాలక శాఖ మంత్రిగా కేటీఆర్ ఉన్నప్పుడు నాల్గవ తేదీ లోపు వేతనాలు చెల్లించామని గుర్తు చేశారు. సంక్రాంతి పండుగ, సమ్మక్క సారక్క జాతర ఉన్న నేపథ్యంలో కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. పదవ తేదీ వచ్చిన పట్టణం లోని పారిశుద్ధ్య కార్మికులకు నేటికీ గౌరవ వేతనం అందలేదని విమర్శించారు. తద్వారా పారిశుద్ధ్య కార్మికులు పనులు మానేయడంతో కొత్తగూడెం కార్పొరేషన్ మురికి కూపంగా మారుతుందని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని స్పష్టం చేశారు.

## పాడి పంటల పండుగ, సంక్రాంతి పండుగ

### మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 10,** సంక్రాంతి ధార్మిక పండుగ కాదని, పాడి పంటల పండుగ, రైతుల పండుగ అని కులమతాలకు అతీతంగా మనందరి పండుగ అని స్థానిక భద్రాద్రి కొత్త గూడెం జిల్లా రామవరం లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లోని. మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు.
సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం పాఠశాల లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముక అని, అన్న ప్రదాత అని అలాంటి రైతులు పంట చేతికి వచ్చాకా ఆ పై వాడికి కృతజ్ఞతలు తెలిజేస్తూ జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. రైతులు సంతోషం గా ఉంటేనే మనమంతా సుఖసంతోషాలతో ఉంటామని , అలాంటి రైతన్నల పండుగ సంక్రాంతి కులమతాలకు అతీతంగా గౌరవించాలి కోరారు. మన సంతోష సమయంలో మనకు అన్నం పెట్టే రైతన్నను జ్ఞాపకం చేసుకోవాలని, వీలైతే ఒక్కరి కన్న సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు ఇంగ్లీషు హిందీ భాషల్లో రైతు గొప్పదనాన్ని, పండుగ విశిష్టత లను, తెలుపుతూ చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు శ్రీమతి పర్వీన్ సుల్తానా,ఉపాధ్యాయురాళ్ళు లక్ష్మీ ప్రసన్న, నీలా, అనితా,సరస్వతీ శిరీషా నసరత్ ,నాజియా, సల్మా, జేఫీషా, లతీఫా, ఖాజా. తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో జరిగిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఉద్యమకారుల ఫోరం వలిగొండ మండలం నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 10.** నల్లగొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట శనివారం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు ఉద్యమకారుల ఫోరం నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షకు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న,వలిగొండ మండల ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, కొండూరు శ్రీరాములు, కొండూరు సత్తయ్య, సుంకి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీలోస్కూల్ లో ఘనగా సంక్రాంతి వేడుకలు.......



**సి కె న్యూస్, వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 10.** వలిగొండ పట్టణములో ఈరోజ స్కూల్ లో
సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.
"హ్యాపీ సంక్రాంతి"
వరుస క్రమములో కూర్చున్నారు.
ఇ సందర్భంగా ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ సంక్రాంతి అంటే సూర్యుడు ఒక రాశి నుంచి మరో రాశిలోకి మారడం (సంక్రమణం), ముఖ్యంగా ధనూ రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించే పవిత్ర సమయం, దీనితో ఉత్తరాయణం మొదలవుతుంది; పండించిన ధాన్యం ఇంటికీ వచ్చేది కాబట్టీ,,రైతుల ఆనందాన్ని, కుటుంబ సభ్యుల సంతోషాన్ని, సంప్రదాయాలను తెలిపే ముఖ్యమైన తెలుగు పండుగ. దీనిని భోగి, సంక్రాంతి, కనుమ, అని మూడు/ రోజులు వైభవంగా జరుపుకుంటారు.పిల్లలకు, తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియచేసారు.
ఈ కార్యక్రమం లో చైర్మెన్ టావుతాం నరహరి, పడమటి మురలీధర్ రెడ్డి, కొంతమ బిక్షపతి, పాలకూర్ల వెంకటేశం, బిమిడి కవిత, నవీన్ రెడ్డీ, సుదీర్, రమేష్
స్వామి, సాయి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మెరుగైన నైపుణ్యాలతోనే యువతకు అవకాశాలు..

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 10,వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకుంటూ పోతేనే యువత తమ భవిష్యత్తును అభివృద్ధి పథంలోకి తీసుకురాగలరని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

శనివారం ఐడీఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో లెర్నెన్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే ఎంఆర్ఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఎన్ ఎ ఎఫ్ ఎస్ స్కీమ్ ద్వారా అప్రెంటిస్‌షిప్ శిక్షణతో పాటు, రేన్ (మద్రాస్) లిమిటెడ్ సంస్థ ద్వారా సి ఎన్ సి మిషన్లపై అప్రెంటిస్‌షిప్ మరియు బ్యాచిలర్ / డిప్లొమా ఇన్‌వోకేషనల్ కోర్సుల్లో రెండు సంవత్సరాల శిక్షణ కోసం నిర్వహించిన ఓరియెంటేషన్ & సెలక్షన్ ప్రోగ్రామ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. నైపుణ్యాలు ఉంటేనే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, యువతలో స్కిల్ డెవలప్‌మెంట్ పెంపొందించాలనే లక్ష్యంతోనే ఈ శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ అప్రెంటిస్‌షిప్ శిక్షణలో ఉచిత శిక్షణతో పాటు స్టైపెండ్ సౌకర్యం, 100 శాతం ప్లేస్‌మెంట్ సపోర్ట్ అందిస్తున్నట్లు వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మల్టీ స్కిల్స్ అవసరమని, యువత నిరంతరం నేర్చుకునే దృక్పథాన్ని అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. యువత తమ లక్ష్యాలను సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ నేపథ్యంలో తన చిన్ననాటి అనుభవాలను కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. తాను పేద కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగానని తెలిపారు. తన తండ్రి ఐటీఐ చదివారని, కుటుంబంలో పెద్దగా చదువుకున్న వారు ఎవరూ లేరని అన్నారు. తాను ఈ స్థితికి చేరుకోవడానికి ఎన్నో పనులు చేశానని, ఎంతో కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్నానని గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు ఉంటాయని, వాటికి భయపడి ఒకేచోట కూర్చుంటే విజయం దక్కదని అన్నారు. కష్టాలను అధిగమించి ఓర్పుతో ముందుకు




వెళ్లిన వారే విజయతీరానికి చేరుకుంటారని పేర్కొన్నారు. ఈ అప్రెంటిస్‌షిప్‌లో మంచిగా శిక్షణ తీసుకొని, యువత ఉద్యోగాలను సాధించి జిల్లాకు, తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ సెలక్షన్ ప్రోగ్రామ్‌కు హాజరుకాలేకపోయిన అభ్యర్థుల కోసం జనవరి 21న మరోసారి ట్రైనింగ్ & సెలక్షన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సెలక్షన్‌లో ఎంపిక కాలేకపోయినా అభ్యర్థులు నిరాశ చెందకుండా, మరింతగా ప్రిపేర్ అయి భవిష్యత్తులో ఇంకా మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి మొత్తం 107 మంది యువకులు హాజరుకాగా, వీరిలో 92 మంది తమ వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు. నమోదు చేసుకున్న అభ్యర్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించి, వారిలో 57 మందిని వివిధ ప్రతిష్ఠాత్మక పరిశ్రమలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు.

ఇందులో ఎంఆర్ఎఫ్ లిమిటెడ్ కంపెనీకి 39 మంది, రానే మద్రాస్ లిమిటెడ్ కంపెనీకి 14 మంది,ట్రైచి కంపెనీకి 4 మంది యువకులు ఎంపికయ్యారని తెలిపారు.

ఎంఆర్ఎఫ్ కంపెనీలో శిక్షణ కాలంలో మొదటి సంవత్సరంలో నెలకు రూ.17,500, రెండో సంవత్సరంలో రూ.18,500, మూడో సంవత్సరంలో రూ.19,500 స్టైపెండ్ అందజేయబడుతుందని తెలిపారు. ఇందులో వసతి సౌకర్యం కోసం రూ.1,000, క్యాంటీన్ సదుపాయం కోసం రూ.350, బస్ సౌకర్యం కోసం రూ.500గా మొత్తం రూ.1,850 మినహాయించి మిగిలిన మొత్తాన్ని స్టైపెండ్ రూపంలో యువతకు చెల్లించబడుతుందని వివరించారు.

రానే (మద్రాస్) కంపెనీ వారు శిక్షణ కాలంలో మొదటి సంవత్సరంలో నెలకు రూ.15,200, రెండో సంవత్సరంలో రూ.16,200 స్టైపెండ్ అందజేస్తారని, శిక్షణ పూర్తయిన అనంతరం ఎంపికైన యువతకు ప్రారంభ జీతంగా నెలకు రూ.22,000 చెల్లించ బడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ కంపెనీ సూపర్‌వైజర్ అమృత్ రాజు, రానే మద్రాస్ కంపెనీ నుండి రిక్రూట్‌మెంట్ అసిస్టెంట్ మేనేజర్ బిస్వజిట్ ఖుంటియా, ఎస్ ఇ ఆర్ పి నుండి బి.నీలయ్య, ఏపిఎం లు ఎల్.వెంకయ్య, జి. ప్రసాద్ రెడ్డి, ఏ. నాగేశ్వర రావు, ఈ.డి.యం కలెక్టరేట్ టెక్నికల్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## నర్సింగ్ హోమ్ స్కానింగ్ సెంటర్లు తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ డాక్టర్ తుకారామ్ రాథోడ్....



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 10, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ పాల్వంచ పట్టణంలోని గణేష్ నర్సింగ్ హోమ్, పద్మావతి స్కానింగ్ సెంటర్, శ్రీరక్ష హాస్పిటల్ స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించడం జరిగినది.చట్ట విరుద్ధంగా స్కానింగ్లు చేసిన యెడల లింగ నిర్ధారణ నిషేధ చట్టం కింద శిక్ష అర్హులు అవుతారని ఆదేశించడం జరిగినది .కాబట్టి రిఫరల్ స్లిప్పు ఉన్నవారికి స్కానింగ్లు చేయాలని సూచించడం జరిగినది. ఆసుపత్రిని లోని వార్డులను, ఆపరేషన్ థియేటర్లను రక్త పరీక్ష కేంద్రాలను కూడా సందర్శించి వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది .ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో నాగలక్ష్మి, హెచ్ ఓ భద్రు, పాల్గొన్నారు.

## టాటా రతన్ సేవా స్ఫూర్తితో ముందుకు సాగుతున్న టాటా ఏఐఏ...

- వృద్ధులువికలాంగుల ఆశ్రమానికి బైక్ ర్యాలీ, దుప్పట్లుదుస్తుల పంపిణీ...
- ఏ ఎస్ ఎన్ 24 న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం టౌన్ ప్రతినిధి అరుణ్ తేజ :



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 10, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టాటా రతన్ చేసిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శం అని మరోసారి చాటిచెప్పింది టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ.

కొత్తగూడెం టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీష్ ఆధ్వర్యంలో ఈరోజు గణేష్ టెంపుల్ పరిధిలోని మెయిన్ బ్రాంచ్ నుంచి హెడ్ ఆఫీస్ పరిధిలో ఉన్న బర్మా క్యాంప్ లోని శ్రీ జ్యోతి వృద్ధులు మరియు వికలాంగుల అనాథాశ్రమం వరకు ద్విచక్ర వాహనాలపై భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా టాటా రతన్ సమాజ సేవలు, మానవత్వ విలువలు గురించి ప్రజలకు వివరిస్తూ ఆశ్రమం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం శీతాకాలంలో చలితో ఇబ్బంది పడుతున్న వృద్ధులు, వికలాంగులకు దుప్పట్లు (రగ్గులు) మరియు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులు, వికలాంగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న టాటా ఏఐఏ బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీష్ మాట్లాడుతూ, "మీకు ఆరోగ్య పరంగా ఏ సమస్య వచ్చినా తక్షణమే మేము అండగా ఉంటాం"

అని భరోసా ఇచ్చారు. ఇదే సందర్భంగా వృద్ధుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతి నెల రూ.2000 చొప్పున తాను ఉన్నంతవరకు అందజేస్తానని జక్కుల సతీష్ ప్రకటించారు. అలాగే లీగల్ అడ్వైజర్ కొచ్చర్ల కమల రాణి మాట్లాడుతూ, వృద్ధుల ఆరోగ్య అవసరాల కోసం ప్రతి నెల రూ.1000 అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొర్ర రాములు, జరుపుల సుధాకర్, కొచ్చెర్ల కమలారాణి,శివప్రసాద్,

మహేష్ వాంకుడోత్,దేవరం జాడి సుమన్ నాగేంద్ర రెడ్డి,విజయ్ కావేటి వాంకుడోత్ సురేష్ అడపా దివ్య శివలీలా వరాల వీరన్న ఈ కార్యక్రమం సేవాభావం, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిందని స్థానికులు అభినందనలు తెలిపారు.

## పాపకొల్లు మాజీ సర్పంచ్ చేసిన సహాయాన్ని పలువురు అభినందనలు




సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హోథిరాం నాయక్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం పాపకొల్లు ఉమ్మడి గ్రామ పంచాయతీ 2006 సర్పంచ్ ఎన్నికల్లో భూక్యా చందా విజయం సాధించిన వారం రోజుల్లో భోజ్యతండ గ్రామ మహిళ దండ్యాల చెరువులో పడి మరణించినది.కావున ఆమెకు భర్త లేదు కాని 3 సంవత్సరాల పాప తల్లి తండ్రిని కోల్పోయిన విషయం గురించి తెలుసుకోనీ గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్యా చందా ,పోలుదాసు కృష్ణమూర్తి రోకటి రంగారావు ఆ పాప పేరుమీద బ్యాంకులో 5000వేల రూ 2006లో జమ చేయడం జరిగింది. ఆ డబ్బులు ఈరోజు నాటికి అనగా ది.8.1.2026.నాటికి 16800రూ బ్యాంకు ఖాతా నుండి డ్రా చేసి భోజ్యతండ గ్రామ పంచాయతీ వద్ద పాపకు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పోల్ దాస్ కృష్ణమూర్తి పాపకొల్లు మాజీజబ సర్పంచ్ భూక్య చందా బొజ్జ తండా సర్పంచ్ లావుడియా ధ్వలి సేవాదళ్ మండల అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్ గ్రామ పెద్దలు మాలోతు కన్యా నాయక్ తదితరులు పాల్గొని మాజీ సర్పంచ్ భూక్యచందాను అభినందనలు తెలిపారు

## చింతకాని మండల అధ్యక్షులు కొండ గోపికి కేంద్ర మంత్రి

**బండి సంజయ్ ఫోన్ .**

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. భారతీయ జనతా పార్టీ చింతకాని మండల అధ్యక్షులు కొండా గోపి పుట్టినరోజు సందర్భంగా కేంద్ర ఓం సహాయ శాఖ మంత్రివర్యులు బండి సంజయ్ ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. బండి సంజయ్ ఫోన్ చేసి శు భాకాంక్షలు తెలపడంతో కొండా గోపి , కార్యకర్తలు మిత్రబృందం శ్రేయోభిలాషులు సంతోషం వ్యక్తపరిచారు.

## శ్రీ గ్లోబల్ హై స్కూల్ నాగులవంచలో ఘనంగా సంక్రాంతి సంబరాలు.....



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ఉన్నటువంటి శ్రీ గ్లోబల్ హైస్కూల్లో సంక్రాంతి పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో అలంకరించారు. విద్యార్థులు రంగురంగుల సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. సంక్రాంతి ప్రత్యేకతను తెలియజేసే విధంగా భోగిమంటలు ఏర్పాటు చేసి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. బాలికలు సాంప్రదాయ నృత్యాలు, అలంకరణతో పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. గ్రామీణ సంస్కృతి ప్రతిబింబించే కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ఆవరణాన్ని రంగురంగుల ముగ్గులతో అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో భారతీయ సాంప్రదాయాలపై అవగాహన పెంపొందించడమే ఇలాంటి వేడుకల లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆనందం, ఉత్సాహాన్ని నింపిందని ప్రశంసించారు.

## పురుషోత్తపట్నం గ్రామంలో హరిచంద్ర నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా భద్రాచలం రాముల వారి "విలాసోత్సవం".



గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 10,దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి భద్రాచలం లో ఉన్న శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి "విలాసోత్సవం" కార్యక్రమం సందర్భంగా హరిచంద్ర నాయక్ ఆధ్వర్యంలో పురుషోత్తపట్నం గ్రామంలో శ్రీ గోకులరామం లో స్వామి వారి"విలాసోత్సవం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ స్వామి వారి విలాసోత్సవం" కార్యక్రమం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కూచి పూడి, కథాకేళి, భరతనాట్యం , వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులను అలరింప చేయడం జరిగింది . అనంతరం భక్తులందరూ కూడా స్వామివారిని దర్శించుకొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా హరిచంద్ర నాయక్ మాట్లాడుతూ, రాములవారికి ఈ సేవ చేసుకునే భాగ్యం నాకు దక్కడం నా అదృష్టం గా భావిస్తున్నాను, గత ఆరు సంవత్సరాల నుండి కూడా స్వామి వారి విలాసోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం భక్తులు ఎక్కువ మంది వచ్చి స్వామివారిని దర్శించుకొని స్వామివారి కృపకు పాత్రులు అవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకట రామిరెడ్డి బుద్ధ ఆదినారాయణ,, తాళ్లూరి చిట్టిబాబు వల్లభనేని చందు,, చావ లక్ష్మీనారాయణ, జక్కం ప్రసాద్, సోమశేఖర్, పూనెం కృష్ణ, భీమవరపు వెంకటరెడ్డి, కుందూరు రామిరెడ్డి, మూర్తల రామిరెడ్డి, అర్తిమల్ల రామచంద్రరావు, రేపాక రాంబాబు, తిప్పన సిద్ధులు, ప్రబోధ్ కుమార్, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ జయభారతి, మరియు పురుషోత్తపట్నం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతీయ గోర్ బంజారా పోరాట సమితి నూతన క్యాలెండర్ ను కారేపల్లి సిఐ సాగర్ నాయక్ ఆవిష్కరణ.



సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హోథిరామ్ నాయక్ : ఖమ్మంజిల్లా వైరా నియోజకవర్గ కారేపల్లి మండలంలోభారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ నాయక్ గారి ఆధ్వర్యంలో కారేపల్లి మండల సిఐ సాగర్ నాయక్ భారతీయ గోర్ బంజారా పోరాట సమితి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ బాబు నాయక్, పాటు గోర్ బంజారా నాయకులు రాములు చౌహాన్, బోడా మంగీలాల్ నాయక్, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ నాయక్ మాట్లాడుతూ గోర్ బంజారా సమాజా అభివృద్ధి హక్కుల సాధన, ఐక్యత కోసం భారతీయ గోర్ బంజారా పోరాట సమితి.నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. నూతన క్యాలెండర్ ద్వారా సమాజంలో అవగాహన పెంపొందించడంలో పాటు సంస్థ లక్ష్యాలను ప్రజలకు చేరువ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న నాయకులకు సిఐ సాగర్ నాయక్ సార్ కి ప్రత్యేక ధన్యవాదాలు

## మేరీ ఇమాక్యులేట్ హై స్కూల్ ఆధ్వర్యంలో.. పిల్లలకు పిక్నిక్.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.

వైరా శాంతినగర్ లోని మేరీ ఇమాక్యులేట్ హైస్కూల్ యాజమాన్యం వారు సంక్రాంతి సెలవు సందర్భంగా 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు పిల్లలకు పిక్నిక్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిల్లలను ఖమ్మం సమీపంలోని వెలుగుమట్ల పార్కుకి తీసుకువెళ్లి పిల్లలని ఆటలు, గేమ్స్ ఇతర ఆటపాటలతోటి, సందడి చేసారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ.. పిల్లలకి చదువుతోపాటు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటవిడుపు కార్యక్రమాలు, సాంస్కృతి కార్యక్రమాలు పిల్లలని ఉత్తేజపరిచేటట్లు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో... స్కూల్ యాజమాన్యం వారు, ప్రిన్సిపల్, కరస్పాండెంట్,ఉపాధ్యాయులు,ఉపాధ్యాయునీయు లు , పిల్లలు తదితరులు పాల్గొన్నారు.





# మీ నమ్మకాన్ని వొమ్ము చేయడం లేదు

- అభివృద్ధి... సంక్షేమంలో ఎక్కడా తగ్గడం లేదు
- పాలేరు నియోజకవర్గ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి ఏదులాపురం :** "రెండేళ్ల క్రితం మీరు ప్రజా ప్రభుత్వం కావాలని నన్ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.. ఆనాడు మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని గుండెల్లో పెట్టుకుని పాలేరు నియోజకవర్గంలో ఎక్కడా తగ్గకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం పాలేరు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని విద్యానగర్‌లో రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేటలో రూ. కోటి రెండు లక్షల యాభై వేల వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు, బస్ షెల్టర్, జంక్షన్ అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే నడిమితండాలో రూ. 77.10 లక్షలు, గొల్లగూడెంలో రూ. 37.20 లక్షలు, జలగంనగర్‌లో రూ. 29.30 లక్షలు, బారుగూడెంలో రూ. 24.27 లక్షలు, ఆటోనగర్‌లో రూ. 17.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టే సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి పొంగులేటి బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై నిప్పులు చెరిగారు. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడి కష్టాలను పట్టించుకోలేదని, రేషన్ కార్డులు అడిగితే మొహం చాటేశారని మండిపడ్డారు. పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులే ఇవ్వకుండా దగా చేసిన గత పాలకుల తీరును ఎండగడుతూ.. తమ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ కార్డులు అందజేయడమే కాకుండా, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా తెలంగాణలో సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు. గతంలో హాస్టళ్లలో పేద పిల్లలకు సరైన తిండి పెట్టలేదని, తమ ప్రభుత్వం వచ్చాక డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను ఏకంగా 200 శాతం పెంచి పేద విద్యార్థులకు అండగా నిలిచామని వివరించారు. సొంత ఇల్లు లేని ప్రతి పేదవాడికి గూడు కల్పించడమే తమ ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. వచ్చే ఏప్రిల్ నెల నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని, ఈ ప్రక్రియ దఫాలవారీగా నిరంతరం కొనసాగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. పేదవారికి ఎల్లవేళలా అండగా ఉండే విధంగానే ఈ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, రాబోయే ఎన్నికల్లోనూ ప్రజల దీవెనలు ఇలాగే కొనసాగాలని కోరారు.

## మంద రాజ్ కుమార్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా యూనియన్ సభ్యులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నాగులవంచ గ్రామపంచాయతీ ఎంపీడబ్ల్యూ మాజీ జిల్లా కమిటీ సభ్యులు మంద.రాజ్ కుమార్ దశ దిన కార్యక్రమానికి హాజరై,చిత్ర పటం వద్ద పూలు చల్లి నివాళులు అర్పిస్తున్న ׳బఘ౹ఴ జిల్లా అధ్యక్షులు,మండల +జూ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు అమర్లపూడి.అప్పారావు, యూనియన్ మాజీ జిల్లా గౌరవ అధ్యక్షులు తాళ్లూరి.వెంకటేశ్వర్లు, చింతకాని మండల అధ్యక్ష, కార్యదర్శులు మోచర్ల. సూర్యప్రకాష్,భహాటం ఫణిరాజు, ఉపాధ్యక్షులు అరివికొట్ల.రామారావు,సహాయ కార్యదర్శి కందిమళ్ళ.బుచ్చిబాబు లతో పాటు పాల్గొన్న వివిధ గ్రామాల పంచాయతీల సిబ్బంది...గతంలో నాగులవంచ, పందిళ్ళపల్లి గ్రామ పంచాయతీ లలో కార్యదర్శి గా పని చేసిన కోట రాహుల్, నిఖిల్,యన్ ఆర్ఈజియస్ మండల టెక్నికల్ అసిస్టెంట్ రాజు లు పాల్గొనడం జరిగింది..ఈ సందర్భంగా రాజ్ కుమార్ తో తమకు వున్న బంధాన్ని,స్మృతులను నెమరు వేసుకోవడం జరిగింది...

## వివాహ రిసెప్షన్ కు హాజరైన చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని గ్రామంలో పదో వార్డు మెంబర్ మాతంగి నాగరాజు సోదరుడు లూకాస్ రేణుక వివాహ రిసెప్షన్ హాజరై వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ మరియు చింతకాని కిలారు సర్పంచ్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్ష ను జయప్రదం చేయండి.





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ( రిజిస్ట్రేషన్ నెంబర్ : 427/2025 ) రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈ నెల 20 మంగళవారం ఉదయం 8 గంటలకు హైదరాబాద్ ఇందిరా పార్క్ దర్నాచౌక్ వద్ద జరిగే తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్ష ను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ నిరుద్యోగ ఉద్యమ కళాకారుల అధ్యక్షుడు పాతకోటి నరసింహారావు అధ్యక్షతన శనివారం అమరవీరుల స్తూపం వద్ద పోస్టర్ లను ఆవిష్కరించడం జరిగింది . తెలంగాణ ఉద్యమంలో కాలికి గజ్జెకట్టి , భుజాన గొంగడేసి , దప్పులమీద నిప్పులవాన కురిపిస్తూ తమ ఆట - పాట ధూంధాంలతో ప్రజలను చైతన్యం చేసి రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన కళాకారులకు తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగాల నియామకాలలో తీవ్ర అన్యాయానికి గురై గత 12 సంవత్సరాలుగా హరిగోస పడుతూ ప్రభుత్వాలకు బాధను విన్నవిస్తూ పేదరికంతో మగ్గుతున్న కళాకారులకు వెంటనే ప్రభుత్వం నిరుద్యోగ కళాకారుల కోసం ప్రవేశపెట్టిన బిల్లు అసెంబ్లీలో పాస్ కావడమే కాకుండా త్వరగా నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతి సారధిలో ఉద్యోగాలు కల్పించాలని కళాకారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పోలూరి రాము , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె ఫక్రుద్దీన్ , జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు నాగేశ్వరరావు , కరిశ పుల్లయ్య , జిల్లా సలహాదారులు కొచ్చర్ల గురవయ్య , గంట వీరభద్రం , జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ , కాలంగి లలిత , గాదారి వెంకన్న , రామదాసు తదితరులు కళాకారులు పాల్గొన్నారు .

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారి క్యాలెండర్ ఆవిష్కరణ



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:** ఆత్మకూరు ఎం : మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు శ్రీ బీర్ల అయిలయ్య గారి నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి గారు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, బీర్ల ఫౌండేషన్ కో ఆర్డినేటర్ బత్తిని ఉప్పలయ్య గౌడ్, సర్పంచులు సోలిపురం ఎల్లా రెడ్డి,పన్నాల సత్తి రెడ్డి, చిన్నం బీరప్ప, ఇంద్రాల అంజయ్య, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు చీూఖ× నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేసిన జర్నలిస్ట్ మేడి స్వామి



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:** పల్లెర్ల గ్రామంలో కాలనీ పిల్లలకు గాలిపటాలు పంపిణీ చేసిన జర్నలిస్ట్ మేడి స్వామి అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఇంట సుఖసంతోషాలతో వికసించాలని కోరుకుంటూ ప్రతి ఒకరికి ముందస్తు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## బిట్స్ పిలాని యంగ్ అలుమ్ని అచీవర్స్ అవార్డు-2026 అందుకున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్ బిట్స్ పిలాని గ్లోబల్ సమ్మిట్ లో అలుమ్ని అచీవర్స్ అవార్డును జిల్లా కలెక్టర్ కు ప్రధానం చేసిన మంత్రి శ్రీధర్ బాబు








**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -11:** ప్రపంచ స్థాయి విద్యా సంస్థ బిట్స్ పిలాని అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యంగ్ అలమ్నస్ అచీవ్‌మెంట్ అవార్డ్స్ (ౕూూూ) 2026 ను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందుకున్నారు. శనివారం హైదరాబాద్ క్యాంపస్ బిట్స్ పిలాన్ ఇన్స్టిట్యూట్ నందు జరిగిన గ్లోబల్ సమ్మిట్ లో యంగ్ అలమ్నస్ అచీవ్‌మెంట్ అవార్డ్ 2026 ౕూూూ) ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర సమాచార, సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతులమీదుగా అందుకున్నారు. యువ వయసులోనే పరిపాలనా రంగంలో అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తూ, ప్రజాసేవలో నూతన ఆలోచనలతో కూడిన పాలన అందిస్తున్నందుకు గాను ఈ అరుదైన గౌరవానికి ఆయనను ఎంపిక చేసినట్లు బిట్స్ పిలాని అలుమ్ని రిలేషన్స్ కమిటి అధికారికంగా ప్రకటించింది.

దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బిట్స్ పిలాని ప్రతి సంవత్సరం అత్యంత కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా కొద్ది మంది అలుమ్నీలకే ఈ అవార్డును ప్రదానం చేస్తుంది. విద్యాభ్యాసం పూర్తయ్యాక తక్కువ కాలంలోనే తమ రంగాల్లో విశేష విజయాలు సాధించి, సంస్థకు గర్వకారణంగా నిలిచిన అలుమ్నీలను గుర్తించి ఈ అవార్డును బిట్స్ పిలాని వారు అందిస్తున్నారు.

## ప్రభాకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ యతీశ్వర్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలం రాగాపురం గ్రామం సర్పంచ్ ఎరుకల యతీశ్వర్ గౌడ్ నల్గొండ శ్రీ సాయి రక్ష హాస్పిటల్ ఎండి తొనుపునూరి ప్రభాకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టువంటి రాఘుపురం సర్పంచ్ ఎరుకల యతీశ్వర్ గౌడ్ రాఘుపురం గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని ఆయనను మర్యాదపూర్వకంగాకలవడం జరిగింది ఈ కార్యక్రమంలో కొంపెల్లి వెంకటేష్ బాకీ శ్రీధర్ కూరెళ్ళ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారి క్యాలెండర్ల పంపిణీ



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:** ఆత్మకూర్:- మండల కేంద్రంలోని మొదటి మరియు రెండవ వార్డులలో ప్రభుత్వ విప్ & శాసన సభ్యులు శ్రీ బీర్ల ఐలయ్య గారి క్యాలెండర్లను పంపిణీ చేయడం జరిగింది...ఈ కార్యక్రమంలో మొదటి వార్డు సభ్యులు కొంగరి పుష్పలతపరుషరాములు చీూఖ× జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరారం రాము, కోరే మహేష్,మరాఠీ శ్రీశైలం మంద్ర రాకేష్, పంజాల శివ తదితరులు పాల్గొన్నారు...

## ఇన్వెస్టర్లకు హెచ్చరిక: 5 ఏళ్లుగా మంచి లాభాలు సంపాదించారా..? అయితే మునిగిపోతారు జాగ్రత్త




జీవితంలో డబ్బు సంపాదించడం ఒక ఎత్తు అయితే.. ఆ వచ్చిన డబ్బును నిలబెట్టుకోవడం మరో పెద్ద పని. ప్రపంచంలో చాలా మంది డబ్బు సంపాదిస్తారు కానీ కొందరి వద్దే అది నిలబడటానికి కారణం దాన్ని వృద్ధి చేసే అలాగే హోల్డ్ చేసే టాలెంట్ చాలా మంది వద్ద లేకపోవటమే. చాలా మందికి ఆర్థిక రంగంలో కొన్ని ఏళ్ల అనుభవం రాగానే తాము అంతా నేర్చేసుకున్నామనే అతివిశ్వాసం మొదలవుతుంది. సరిగ్గా ఇదే పాయింట్ వద్ద ఇన్వెస్టర్లు తమ జీవితంలో అతిపెద్ద ఫైనాన్షియల్ మిస్టేక్స్ చేస్తుంటారని అన్నారు జాక్టర్ మనీ వ్యవస్థాపకులైన సీఏ అభిషేక్ వాలియా. 5 ఏళ్ల పాటు వరుసగా లాభాలు రావడం లేదా ఆదాయం పెరగడం అనేది ఒక ఇన్వెస్టర్‌కు అత్యంత ప్రమాదకరమైన సమయమని సీఏ హెచ్చరిస్తున్నారు.సాధారణంగా ఒక వ్యక్తి ఐదేళ్ల పాటు మార్కెట్లో మంచి రాబడిని చూసినప్పుడు.. తన నిర్ణయాలన్నీ సరైనవేనని బలంగా నమ్ముతుంటాడు. మార్కెట్ పరిస్థితులు అనుకూలించడం వల్ల వచ్చిన లాభాలను తన మేధస్సు వల్ల వచ్చినవిగా భావించడం ఇక్కడే మొదలవుతుంది. ఈ దశలో ఇన్వెస్టర్లు తమ శక్తికి మించి రిస్క్ తీసుకోవడం ప్రారంభిస్తారు. ఆదాయం స్థిరంగా పెరుగుతోంది కదా అన్న ధీమాతో భారీగా అప్పులు చేయడం, లగ్జరీ వస్తువుల కోసం ఖర్చు చేయడం లేదా అత్యంత రిస్క్ ఉన్న పథకాల్లో భారీగా పెట్టుబడి పెట్టడం వంటివి చేస్తుంటారని సీఏ హెచ్చరించారు. భవిష్యత్తు కూడా గడిచిన ఐదేళ్లలాగే సాఫీగా సాగుతుందని వారు భ్రమపడి ఆర్థిక చిక్కుల్లో ఇరుక్కుంటుంటారని అన్నారు.కానీ ఫైనాన్షియల్ మార్కెట్లు ఎప్పుడూ ఒకే దిశలో పయనించవని ఇన్వెస్టర్లు గురించారన్నారు సీఏ. మార్కెట్ సైకిల్ మారినప్పుడు లేదా ఆదాయ వనరులు తగ్గినప్పుడు, అప్పటివరకు సౌకర్యవంతంగా అనిపించిన అప్పులే భారంగా మారుతాయన్నారు. ఓవర్ కాన్ఫిడెన్స్ తో చేసిన పెట్టుబడులు నష్టాలను మిగిల్చినప్పుడు ఇన్వెస్టర్లు కోలుకోలేని దెబ్బ తింటారని పేర్కొన్నారు. ఐదేళ్ల విజయం వచ్చే ఇరవై ఏళ్ల భవిష్యత్తును నిర్ణయించలేదని చాలా మంది ఆలస్యంగా గుర్తిస్తారని.. ముఖ్యంగా ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియో అగ్రెసివ్‌గా ఉన్నప్పుడు మార్కెట్ కరెక్షన్ కు లోనైతే ఆ షాక్‌ను తట్టుకునే కుషన్ లేకపోవడం వల్ల భారీగా నష్టపోతారని వివరించారు.నిజమైన విజయవంతమైన ఇన్వెస్టర్లు భిన్నంగా ఆలోచిస్తారని అభిషేక్ వాలియా వివరిస్తున్నారు. విజయాన్ని చూసి పొంగిపోరు, అలాగే ఓవర్ కాన్ఫిడెన్స్ తో అప్పులు పెంచుకోరని చెప్పారు. మార్కెట్లు ఎంత లాభాలను ఇస్తున్నప్పటికీ వారి ప్రవర్తన మాత్రం చాలా కన్జర్వేటివ్ గానే ఉంటుందన్నారు. వారు ఎప్పుడూ అనుకోని పరిస్థితులకు సిద్ధంగానే ఉంటారన్నారు. ఆర్థిక రంగంలో 'వినయం' అనేది మెమెంటం కంటే ఎక్కువ కాలం నిలుస్తుందని తేల్చి చెప్పారు. వేగం ఎప్పుడైనా ఆగిపోవచ్చు.. కానీ వినయం ఉన్న ఇన్వెస్టర్ మార్కెట్ ఒడిదుడుకులకు లోనైనప్పుడు పానిక్ అవ్వకుండా.. దీర్ఘకాలిక లక్ష్యాల వైపు స్థిరంగా పయనించగలడన్నారు. ఐదేళ్ల విజయం మీకు పాఠాలు నేర్పవచ్చు, కానీ అంతా నేర్చేసుకున్నామనే భ్రమలో ఉంటే మాత్రం అది భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకునేలా చేస్తుందని ఇన్వెస్టర్ల మైండ్ సెట్ మిస్టేక్స్ వల్ల నష్టపోతున్న తీరు గురించి చెప్పారు

## డిజిటల్ ఎకానమీ దిశగా నేపాల్.. కొత్త క్యాష్ పేమెంట్ రూల్స్.. మారిన లిమిట్స్




నేపాల్ ప్రభుత్వం తన ఆర్థిక వ్యవస్థలో పారదర్శకతను పెంచే దిశగా సంచలన నిర్ణయం తీసుకుంది. జనవరి 15 నుంచి డబ్బు వినియోగం గురించి కొత్త రూల్స్ అమలులోకి తీసుకొస్తోంది నేపాల్. వస్తుసేవల క్రయవిక్రయాలకు సంబంధించి నగదు లావాదేవీలపై పరిమితిని విధించింది. ఇకపై నేపాల్‌లో ఏ వ్యక్తి అయినా.. లేదా సంస్థ అయినా ఒక ట్రాన్సాక్షన్ లో 5 లక్షల నేపాలీ రూపాయలకు మించి క్యాష్ నేరుగా చెల్లించడానికి వీలుండదు. దీనికంటే పెద్ద మొత్తంలో చెల్లింపులు చేయాలంటే తప్పనిసరిగా బ్యాంకింగ్ వ్యవస్థ లేదా డిజిటల్ పేమెంట్ వ్యవస్థలను ప్రజలు వాడాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.నేపాల్ ఈ కఠిన నిర్ణయం తీసుకోవడానికి ప్రధాన కారణం అంతర్జాతీయ ఒత్తిడితో పాటు అంతర్గత ఆర్థిక భద్రత సమస్యలే. ప్రస్తుతం నేపాల్ అంతర్జాతీయ మనీ లాండరింగ్ నిరోధక సంస్థ గ్రే లిస్టో ఉంది. దేశంలో ఆర్థిక కార్యకలాపాల్లో మనీ లాండరింగ్, ఉగ్రవాద నిధుల సరఫరాను అరికట్టడానికి 'మనీ లాండరింగ్ నిరోధక చట్టం, 2008' కింద ఈ నగదు పరిమితిని విధించారు. గతంలో ఈ నగదు లావాదేవీల పరిమితి 10 లక్షల రూపాయలుగా ఉండగా.. ప్రస్తుతం దానిని సగానికి తగ్గిచటం జరిగింది. నేపాల్ సెంట్రల్ బ్యాంక్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం.. కంపెనీలు, సంస్థలు లేదా కార్యాలయాల పేరుతో జారీ అయ్యే చెక్కులు తప్పనిసరిగా 'అకౌంట్ పేయీ' మాత్రమే అయి ఉండాలి. అంటే ఆ నగదు నేరుగా సంబంధిత వ్యక్తి లేదా సంస్థ ఖాతాలోకే జమ అవుతుంది. అయితే ఈ రూల్ నుంచి ప్రభుత్వం కొన్ని మినహాయింపులు కూడా ఇచ్చింది. బ్యాంకుల్లో నగదు డిపాజిట్ చేయడం, తీసుకున్న రుణాల అసలు వడ్డీ చెల్లించడం, ఆర్థిక సంస్థల మధ్య జరిగే అంతర్గత లావాదేవీలకు ఈ 5 లక్షల పరిమితి వర్తించదని నేపాల్ వెల్లడించింది.అంతేకాకుండా సరైన కారణంతో పాటు డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందనే వివరాలు చూపిస్తే దేశంలో భారీగా నగదును తీసుకెళ్లేవారికి ఎటువంటి ఆంక్షలు ఉండవు. అత్యవసర పరిస్థితుల్లో ఎవరైనా డిపాజిటర్ పరిమితికి మించి నగదు కావాలని దరఖాస్తు చేసుకుంటే.. బ్యాంకులు ఆ కారణం సరైనదిగా భావిస్తే డబ్బు ఇవ్వొచ్చు. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వైపు నేపాల్ వేగంగా అడుగులు వేస్తోందనడానికి తాజా పరిస్థితులు చెప్పకనే చెబుతున్నాయి. క్యాష్ వినియోగాన్ని తగ్గించి.. ప్రతి పైసా లెక్కలోకి వచ్చేలా చేయడం ద్వారా దేశ ఆర్థిక పురోగతికి బాటలు వేయాలని నేపాల్ ప్రభుత్వం భావిస్తోంది.

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌ని కూడా వెనిజులా మదురోలా ఎత్తుకెళతారా..? ట్రంప్ కీలక కామెంట్స్..

వెనిజులా మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా బలగాలు బంధించి.. విచారణ పేరుతో అమెరికాకు తరలించిన సంగతి తెలిసిందే. అయితే ఈ నేపథ్యంలో.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విషయంలోనూ అటువంటి సాహసోపేతమైన చర్య తీసుకునే అవకాశం ఉందా? రష్యా లాంటి దేశంపై ట్రంప్ ఇలాంటి ఆలోచన కలలో కూడా చేయగలరా అనే ప్రశ్నలు కూడా సోషల్ మాడియాలో ఉన్న సంగతి తెలిసిందే. ఇలాంటి ప్రశ్నలకు ట్రంప్ ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. పుతిన్‌ను బంధించేందుకు ఎటువంటి ప్రత్యేక సైనిక చర్య అవసరం ఉంటుందని తాను అనుకోవడం లేదని ట్రంప్ స్పష్టం చేశారు. గతంలో పుతిన్‌తో తనకు ఉన్న సంబంధాలను గుర్తు చేసుకుంటూ.. ఆయనతో నాకు ఎప్పుడూ మంచి సంబంధాలే ఉండేవి అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే ప్రస్తుత రష్యా తీరుపై ఆయన అసంతృప్తిని కూడా వ్యక్తం చేశారు. పుతిన్ ప్రవర్తన నాకు చాలా నిరాశ కలిగించిందంటూనే.. పుతిన్‌ను పట్టుకోవాల్సిన అవసరం రాకపోవచ్చని ట్రంప్ అన్నారు.

# భోగి పండుగ జనవరి 14.. మళ్లీ 2040 దాకా ఇలాంటి రోజు రాదు..!

**సంక్రాంతి పండుగ వచ్చిందంటే సిటీ జనాలు ఊళ్ల బాట పడతారు. 24 గంటలు రద్దీగా ఉండే పట్టణాలు ఒక్కసారిగా వెలవెలబోయి సిటీల్లో మార్పు కనిపిస్తుంది. ఒక్క సిటీలోనే కాదు సంక్రాంతి పండుగ సమయంలో ప్రకృతిలో కూడా మార్పులొస్తాయి. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించిన సమయం ఆధారంగా సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. ఆ రోజుకు ముందు రోజు భోగి పండుగను ఎంతో వైభవంగా జరుపుకుంటారు. కాని ఈ ఏడాది భోగి రోజు ( జనవరి 14)కు చాలా విశిష్టత ఉందని పండితులు చెబుతున్నారు. మళ్లీ ఇలాంటి రోజు 2040 వరకు రాదని చెబుతున్నారు. ఈ ఏడాది భోగి రోజుకు ఉన్న విశిష్టత గురించి తెలుసుకుందాం...!**



సంక్రాంతి పండుగ కాలంలో సూర్యుడు దక్షణయానం నుంచి ఉత్తరాయానంలోకి ప్రవేశిస్తాడు. ఈ మార్పుతో పాటు వాతావరణంలో చలి తీవ్రత పెరుగుతుంది. చలిని ఎదుర్కొనే సంప్రదాయంగా భోగి మంటలు వేయడం ద్వారా సంక్రాంతి ఉత్సవాలు మొదలవుతాయి. ఈ రోజునే భోగి పండుగగా జరుపుకుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా ఈ ఆచారం ఎక్కువగా కనిపిస్తుంది. చలి తగ్గాలని కోరుకోవడం మాత్రమే కాకుండా పాతవి వదిలి కొత్త జీవితానికి స్వాగతం పలకడం అనే భావన కూడా ఈ మంటల వెనుక ఉంది.

2026 సంవత్సరంలో భోగి పండుగకు మరింత ప్రత్యేకత ఏర్పడింది. ఈ ఏడాది భోగి రోజునే పుష్య మాసం కృష్ణ పక్షం ఏకాదశి తిథి ప్రారంభమవుతుంది. జనవరి 13 సాయంత్రం 3 గంటల 18 నిమిషాల నుంచి ఈ ఏకాదశి తిథి ప్రారంభమై జనవరి 14 సాయంత్రం 5 గంటల 53 నిమిషాల వరకు కొనసాగుతుంది. ఈ ఏకాదశిని షట్తిల ఏకాదశిగా పిలుస్తారు. భోగి పండుగ మరియు ఏకాదశి ఒకే రోజున కలసి రావడం చాలా అరుదైన సంఘటనగా పండితులు చెబుతున్నారు..

### భోగి రోజే షట్తిల ఏకాదశి

భోగి రోజున కొన్ని నియమాలు పాటించడం ఆనవాయితీ. కానీ ఈసారి ఏకాదశి కూడా కలసి రావడంతో ఈ దినానికి మరింత ఆధ్యాత్మిక విలువ ఏర్పడింది. ఉపవాసం ఉండడం, విష్ణు పూజ చేయడం వంటి ఆచారాలు ఈ రోజున చేయడం శుభప్రదంగా భావిస్తారు.

### తులసి వనంలో గోదాదేవి..

భోగి పండుగకు గోదాదేవి చరిత్ర కూడా బలంగా ముడిపడి ఉంది. సూర్యుడు ధనుర్మాసంలో ప్రవేశించిన రోజునే తులసి వనంలో గోదాదేవి అవతరించినట్లు పురాణ కథనం. ఆమె బాల్యంలోనే విష్ణుమూర్తి పట్ల భక్తి పెంచుకుని, పెద్దయ్యాక ఆయనను తప్ప మరెవ్వరినీ వివాహం చేసుకోనని నిర్ణయించుకుంది. పెద్దలు ఆమె సంకల్పాన్ని గౌరవించి విష్ణుమూర్తికే వివాహం చేయాలని నిర్ణయించారు.

గోదాదేవి తన కోరిక నెరవేరాలనే భావంతో ధనుర్మాసం మొత్తం 30 రోజుల పాటు ప్రతిరోజూ పాశురాలు పాడుతూ, పొంగలి మాత్రమే నైవేద్యంగా స్వీకరిస్తూ తపస్సు చేసినట్లు చెబుతారు. ఈ విధంగా 30 రోజులు గడిచిన తరువాత రంగనాథుడు ప్రత్యక్షమై ఆమెను వివాహం చేసుకుంటానని వరమిచ్చాడు. పెద్దల సమ్మతితో రంగనాథపురంలో రంగనాథుడు ... గోదాదేవిల వివాహం ఘనంగా జరిగిందని పురాణాల ద్వారా తెలుస్తుంది. ఈ సంఘటన భోగి పండుగ రోజున జరిగినట్లు సంప్రదాయం చెబుతుంది. అందుకే భోగి రోజున అనేక ఆలయాల్లో గోదా కళ్యాణం నిర్వహిస్తారు.

### ఉపవాస నియమం..

ఈ ఏడాది ( 2026) భోగి రోజునే షట్తిల ఏకాదశి రావడంతో కొన్ని ప్రత్యేక ఆచారాలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఈ రోజున ఉపవాస నియమం పాటించడం ఎంతో శుభప్రదమని చెబుతారు. అలాగే నువ్వుల పిండి లేదా నువ్వుల నూనెను శరీరానికి పూసుకుని స్నానం చేయడం, స్నాన జలంలో నల్ల నువ్వులు కలపడం మంచి ఫలితాలు కలుగుతాయని శాస్త్రాల ద్వారా తెలుస్తుంది. ఈ విధంగా చేయడం వల్ల జాతకంలోని దోషాలు తొలగి అంతా శుభం కలుగుతుందని పండితులు చెబుతున్నారు.

### భోగి మంటలకు..

ఆధ్యాత్మిక దృష్టితో చూస్తే భోగి మంటలకు ప్రత్యేక అర్థం ఉందని పండితులు చెబుతారు. దక్షణయాన కాలంలో ఎదురైన కష్టాలు తొలగి, ఉత్తరాయాణంలో మంచి రోజులు ప్రారంభమవాలని కోరుకుంటూ ఈ మంటలు వేస్తారని విశ్వాసం. అందుకే భోగి పండుగను కేవలం ఆచారంగా కాకుండా ఆత్మశుద్ధి దినంగా కూడా భావిస్తారు.

షట్తిల ఏకాదశి రోజున నువ్వులను ఏదో ఒక రూపంలో ఆహారంగా తీసుకోవడం ప్రత్యేకంగా చెప్పబడింది. అలాగే నువ్వులను దానం చేయడం కూడా ఈ రోజున విశిష్టంగా భావిస్తారు. విష్ణు సహస్రనామ పారాయణం చేయడం, విష్ణుమూర్తిని స్మరించడం ఈ ఏకాదశి రోజున మరింత పుణ్యదాయకమని పండితులు సూచిస్తున్నారు.

### వామన అవతారంలో..

భోగి మంటల వెనుక పురాణ గాథ కూడా ప్రసిద్ధి చెందింది. వామన అవతారంలో వచ్చిన శ్రీమహావిష్ణువు బలి చక్రవర్తిని పాతాళానికి పంపిన తరువాత అతనికి ఒక వరం ఇచ్చినట్లు పురాణాలు చెబుతాయి. ఆ వరం ప్రకారం బలి చక్రవర్తి పాతాళానికి రాజుగా ఉండాలి. అలాగే ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగకు ముందు అంటే భోగి రోజున భూలోకానికి వచ్చి ప్రజలను దర్శించి ఆశీర్వదించాలి అని విష్ణువు అనుగ్రహించినట్లు కథనం. అందుకే సంక్రాంతికి ముందు రోజు భోగి మంటలు వేసి బలి చక్రవర్తిని ఆహ్వానించే సంప్రదాయం ఏర్పడిందని పురాణాల ద్వారా తెలుస్తుంది. . !

# పూణే రియల్ ఎస్టేట్ బబుల్.. రూ.కోటి 80లక్షలు ఉన్న ఫ్లాట్ రెండు వారాల్లో రూ.2 కోట్లు అయ్యింది




పూణేలో రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో పెరుగుతున్న రేట్లు, స్పీడు ఇప్పుడు సామాన్యులకు చుక్కలు చూపిస్తోంది. కేవలం 15 రోజుల్లోనే ఒక ఫ్లాట్ ధర ఏకంగా రూ.20 లక్షల వరకు పెరగడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. కునాల్ గాంధీ అనే నెటిజన్ ఎక్స్ వేదికగా పంచుకున్న తన అనుభవం మెట్రో నగరాల్లో రియల్ ఎస్టేట్ బబుల్ ఏ స్థాయిలో ఉందో అద్దం పడుతోంది.

కునాల్ తెలిపిన వివరాల ప్రకారం.. పూణేలో ఒక కొత్త ప్రాజెక్ట్ లాంచ్ అయిన సమయంలో 3బీఎఖ ఫ్లాట్ కోసం వెళ్లినప్పుడు బిల్డర్ రూ. కోటి 80లక్షలు కోట్ చేశారని వెల్లడించారు. సరిగ్గా రెండు వారాల తర్వాత మళ్ళీ వెళ్తే.. అదే ఫ్లాట్ ధర రూ.కోటి 95లక్షలకు పెంచినట్లు వెల్లడించారు. నిన్న మరోసారి వాకబు చేస్తే ఆ ధర రూ. 2 కోట్లకు చేరుకుందని.. వచ్చే నెలకల్లా అది రూ.2కోట్ల 15 లక్షలు అవుతుందని రియల్టర్లు చెబుతున్నట్లు తన ట్వీటులో వివరించారు. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు ఇది నిజమైన డిమాండ్ వల్ల జరుగుతోందా లేక కృత్రిమంగా సృష్టించిన కొరత అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

చాలా మంది నెటిజన్లు బిల్డర్ల మాయాజాలాన్ని తప్పుపడుతున్నారు. కేవలం 80 శాతం ప్రాజెక్ట్ అమ్ముడైపోయిందని తప్పుడు ప్రచారం చేస్తూ.. లేని డిమాండ్ సృష్టించి రేట్లు పెంచుతున్నారని ఆరోపిస్తున్నారు. ఉద్యోగులకు జీతాలు పెరగడం లేదు కానీ.. ఆస్తుల విలువ మాత్రం రాకెట్ వేగంతో దూసుకుపోతోందని, ఇది సామాన్యుడిని కోలుకోలేని అప్పుల ఊబిలోకి నెట్టేస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు మాత్రం అధిక జీతాలున్న వారి కొనుగోలు శక్తి పెరగడం వల్లే ఇలా ఎడాపెడా రేట్లు పెరిగిపోతున్నాయని అభిప్రాయపడుతున్నారు. మొత్తం మీద పూణే రియల్ ఎస్టేట్ రేట్ల వేగం ఇప్పుడు దేశవ్యాప్త చర్చకు దారితీసింది.

# శ్రీధర్ వెంబు విడాకుల కేసు.. భార్య ఆరోపణలు.. జోహో వెంబు వివరణ.. అసలేం జరుగుతోంది?



దేశీయ టెక్ కంపెనీ జోహో వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు.. ఆయన భార్య ప్రమీలా శ్రీనివాసన్ మధ్య జరుగుతున్న విడాకుల పోరాటం ప్రస్తుతం కార్పొరేట్ ప్రపంచంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. సుమారు 5 బిలియన్ డాలర్లు దాదాపు రూ. 45వేల కోట్లకు పైగా విలువైన సాఫ్ట్‌వేర్ సామ్రాజ్యంలో వాటాలకు సంబంధించి జరుగుతున్న ఈ న్యాయపోరాటం.. ఇప్పుడు రూ.15వేల కోట్ల విలువైన బాండ్ల చుట్టూ తిరుగుతోంది. సామాన్యులకు సైతం ఆశ్చర్యం కలిగించే రీతిలో.. ఒక విజయవంతమైన బిజినెస్ మెన్ పర్సనల్ లైఫ్ అలాగే కంపెనీ ఆస్తుల మధ్య జరుగుతున్న ఈ వివాదం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

అసలు వివాదంలోకి వెళితే.. శ్రీధర్ వెంబు తన వద్ద ఉన్న జోహో కంపెనీ షేర్లను తన భార్యకు తెలియకుండా రహస్యంగా తన బంధువులకు, ఇతరులకు ట్రాన్స్ ఫర్ చేశారని ప్రమీల ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా కంపెనీలో ఆమెకు రావాల్సిన వాటాను దక్కనివ్వకుండా చేసేందుకే ఈ ఆర్థిక లావాదేవీలు జరిగాయని అమెరికా కోర్టులో వాదిస్తున్నారు. ఈ క్రమంలోనే సుమారు రూ.15వేల కోట్ల విలువైన ఆర్థిక లావాదేవీలు, బాండ్ల బదిలీ అంశం తెరపైకి వచ్చింది. ఒకప్పుడు ఆదర్శ దంపతులుగా పేరున్న వీరి మధ్య.. ఇప్పుడు ఆస్తుల పంపకం, నమ్మకద్రోహం అనే అంశాలపై తీవ్రమైన చర్చ జరుగుతోంది.

మరోవైపు శ్రీధర్ వెంబు ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నారు. తాను ఎప్పుడూ తన భార్యకు లేదా తన కుమారుడికి అన్యాయం చేయలేదని కేవలం తనపై బురదజల్లేందుకే ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వాదిస్తున్నారు. తన సోదరులు, ఇతర కుటుంబ సభ్యులకు షేర్ల బదిలీ అనేది చట్టబద్ధంగానే జరిగిందని ఆయన సమర్థించుకుంటున్నారు. కంపెనీ ఎదుగుదల కోసం తీసుకున్న నిర్ణయాలను వ్యక్తిగత కక్షలకు వాడుకోవడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ గొడవ వల్ల జోహో వంటి ప్రతిష్టాత్మక కంపెనీ ప్రతిష్ట దెబ్బతింటోందని ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ కేసు అమెరికాలోని కాలిఫోర్నియా కోర్టులో విచారణలో ఉంది. ఆటిజంతో బాధపడుతున్న తన కుమారుడి భవిష్యత్తు కోసం తాను పోరాడుతున్నానని ప్రమీల చెబుతుండగా.. ఇది కేవలం డబ్బు కోసం జరుగుతున్న డ్రామా అని వెంబు వర్గం కొట్టిపారేస్తోంది. సోషల్ మీడియాలో నెటిజన్లు కూడా రెండు వర్గాలుగా విడిపోయి చర్చిస్తున్నారు. ఒక స్టార్టప్ వ్యవస్థాపకుడి వ్యక్తిగత జీవితం కంపెనీ భవిష్యత్తును ఎలా ప్రభావితం చేస్తుందనే దానికి ఈ వివాదం ఒక నిదర్శనంగా నిలిచింది. రూ.15వేల కోట్ల 'బాండ్ల వివాదం చివరకు ఎటు వైపు మలుపు తిరుగుతుందో అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఈ అలవాటు మీకూ ఉందా?



శీతాకాలం, వర్షాకాలంలో మనస్సు సమోసాలు, పకోడీలు, బజ్జీలు వంటి వేయించిన ఆహారాల వైపు వెళుతుంది. కానీ మీకు తెలుసా ఈ ఆహారాలు తినే సమయం మీ ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందట. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల తర్వాత మీరు తినే ఆహారం మీ జీర్ణక్రియ, జీవక్రియపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు..సాయంత్రం వేళల్లో చల్లటి వాతావరణంలో వేడిగా, కారంగా ఉండే చిరుతిళ్లు తినాలనే కోరిక కలగడం సహజం. ముఖ్యంగా శీతాకాలం, వర్షాకాలంలో మనస్సు సమోసాలు, పకోడీలు, బజ్జీలు వంటి వేయించిన ఆహారాల వైపు వెళుతుంది. కానీ మీకు తెలుసా ఈ ఆహారాలు తినే సమయం మీ ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందట. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల తర్వాత మీరు తినే ఆహారం మీ జీర్ణక్రియ, జీవక్రియపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నోటి రుచి కోసం తీసుకునే కొన్ని ఆహారాలు శరీరంలో కొవ్వు, చక్కెర స్థాయిలను అకస్మాత్తుగా పెంచుతాయి. కాబట్టి ఈ ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది. కాబట్టి సాయంత్రం వేళల్లో మీరు ఏ రకమైన ఆహారాలు తినకూడదు? ఎందుకు తినకూడదు? సమోసాలు, పకోడాలు, అధిక వెన్న కంటెంట్ ఉన్న బర్గర్లు, పిజ్జాలు వంటి జంక్ ఫుడ్ అస్సలు తీసుకోకూడదు. అలాగే జిలేబీ,అధిక చక్కెర కంటెంట్ ఉన్న ఇతర స్వీట్లు వద్దనే వద్దు. మసాలా పూరి వంటి కారంగా ఉండే ఆహారాలు కూడా ముట్టుకోవద్దు. వేయించిన ఆహారాలు టైప్-2 డయాబెటిస్‌తో నేరుగా ముడిపడి ఉంటాయి. అవి ఇన్సులిన్ నిరోధకతను పెంచుతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను దెబ్బతీస్తాయి. రాత్రిపూట జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. అంతే కాదు అవి గ్యాస్, ఆమ్లత్వం, ఉబ్బరం వంటి సమస్యలను కూడా కలిగిస్తాయి. వేయించిన ఆహారాలు పేగులోని మంచి బ్యాక్టీరియాను తగ్గిస్తాయని, మంటను పెంచుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. వాటిలోని అధిక కేలరీలు శరీరంలో వేగంగా కొవ్వు పేరుకుపోవడానికి దారితీస్తాయి.

# చికెన్‌లో పెరుగు వేసి వండుతున్నారా?



నాన్ వెజ్ అంటే ఇష్టపడని వారు ఎవరు ఉంటారు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా చికెన్ వండుకొని తింటారు. ఇక చికెన్ చాలా టేస్టీగా ఉండటం కోసం అందులో వివిధ రకాల ఇగ్రీడియన్స్ వేస్తారు. ముఖ్యంగా, చాలా మంది చికెన్‌లో పెరుగు వేసి వండుతుంటారు. కానీ చికెన్‌లో పెరుగు వేసి వండటం అస్సలే మంచిది కాదు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు చాలా మంది ఎంతో ఇష్టంగా చికెన్ తింటుంటారు. కొంత మంది చికెన ఫ్రై, మరికొంత మంది చికెన్ బిర్యానీ చేసుకొని తింటుంటారు. ఇక మంచి టేస్ట్, కర్రీ చిక్కగా, చాలా టేస్టీగా ఉండటం కోసం కొందరు పెరుగు కలుపుతుంటారు. అయితే ఇలా చేయడం వలన అనారోగ్య సమస్యలు దరిచేరే ప్రమాదం ఉన్నదంట. పెరుగు చల్లటి, పుల్లటి స్వభావం కలిగి ఉంటుంది. చికెన్ వేడి స్వభావంతో ఉంటుంది. అందువలన ఈ రెండింటి కలిపి తినడం వలన కడుపు సమస్యలు వస్తాయంట. ముఖ్యంగా అజీర్ణం, కడుపు నొప్పి, గుండెల్లో మంట వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నదంట. అంతే కాకుండా పెరుగులో ఉండే యాసిడ్స్, చికెన్‌లో ఉండే ప్రోటీన్‌తో కలవడం, అలాడే, చికెన్, పెరుగు కలిపి తినడం వలన కొంత మందికి విరేచనాల వంటి సమస్యలు, ఆహారం తినాలనిపించకపోవడం వంటి సమస్యలు ఎదురు అవుతాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు ఈ కాంబినేషన్ తినడం చాలా ప్రమాదకరం అంటున్నారు ఆయుర్వేద నిపుణులు.ఇవే కాకుండా చర్మ సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉన్నదంట. చర్మంపై దుద్దర్లు, దురద, అలెర్జీ వంటి సమస్యలు తలెత్తుతాయి. అంతేకాకుండా కొంత మందిలో ఇది అధిక బరువు, వాతానికి కూడా కారణం అవుతుంది. అందువలన వీలైనంత వరకు చికెన్‌లో పెరుగు వేయకపోవడమే మంచిదంట. ఒక వేళ మీరు చికెన్‌లో పెరుగు వేసి వండాలి? ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకూడదు అంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంట. ముఖ్యంగా చికెన్‌లో పెరుగు వేయాలి అనుకుంటే అది ఎక్కువ పుల్లగా లేకుండా చూసుకోవాలి. అలాగే మ్యారినేషన్ చాలా తక్కువ సేపు చేయాలంట.

# అదృష్టం సొంతం కావాలంటే ఏ సమయంలో నిద్ర లేవాలి!



ప్రస్తుత ఆధునిక కాలంలో అర్ధరాత్రి వరకు మేల్కొనడం, మరుసటి రోజు ఆలస్యంగా నిద్రలేవడం చాలామందికి అలవాటుగా మారింది. ఆఫీస్ పనులు, నైట్ లైఫ్ బాగా అలవాటైన నేటి కాలం వారికి. కానీ మన పూర్వీకులు, రుషులు తెల్లవారుజామునే నిద్రలేవాలని ఎందుకు చెప్పేవారో ఎప్పుడైనా ఆలోచించారా? ఏ పని చేసినా విజయం లభించాలన్నా, శరీరం రోగాల బారిన పడకుండా ఉండాలన్నా ఒక ప్రత్యేకమైన సమయం ఉంది. ఆ సమయాన్నే హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. ఆ సమయంలో మేల్కొంటే కేవలం ఆరోగ్యం మాత్రమే కాదు, అపారమైన జ్ఞానం మరియు దైవిక శక్తి కూడా లభిస్తాయని నమ్ముతారు. అదే 'బ్రహ్మ ముహూర్తం'. అసలు ఉదయం 4:00 నుండి 5:30 గంటల మధ్య కాలంలో ఏం జరుగుతుంది? హిందూ శాస్త్రాల ప్రకారం సూర్యోదయానికి ముందు ఉండే సమయాన్ని బ్రహ్మ ముహూర్తంగా పిలుస్తారు. అంటే దాదాపు ఉదయం 4:00 గంటల నుండి 5:30 గంటల వరకు ఉండే ఈ సమయం జ్ఞానానికి అధిపతి అయిన బ్రహ్మ దేవుడికి అంకితం చేయబడింది. ఆ సమయంలో ప్రకృతి అత్యంత స్వచ్ఛంగా, ప్రశాంతంగా ఉంటుంది. ఆయుర్వేదం ప్రకారం ఈ సమయంలో మేల్కొనడం వల్ల మన శరీరంలోని 'జీవ గడియారం' సరిగ్గా రీఛార్జ్ అవుతుంది. ఇది ఒక ఆరోగ్యకరమైన దినచర్యకు పునాది వేస్తుంది. బ్రహ్మ ముహూర్తంలో మేల్కొనడం వల్ల మనస్సుపై సానుకూల ప్రభావం పడుతుంది. ఉదయం పూట శబ్ద కాలుష్యం తక్కువగా ఉండటం వల్ల ఏకాగ్రత, సృజనాత్మకత పదింతలు పెరుగుతాయి. చదువుకునే విద్యార్థులకు ఇది అత్యంత అనువైన సమయం. ప్రశాంతమైన వాతావరణం వల్ల మనసులోని ఆందోళనలు, ఒత్తిడి మాయమై ప్రశాంతత లభిస్తుంది. ధ్యానం, ప్రార్థన, యోగా వంటి పనులు చేయడానికి ఇది సరైన సమయం. ఈ సమయంలో చేసే ప్రార్థనలు దైవిక శక్తితో మనల్ని త్వరగా అనుసంధానం చేస్తాయని, ఆత్మజ్ఞానం కలుగుతుందని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతుంటారు. తెల్లవారుజామున గాలిలో ఓజోన్ మరియు ఆక్సిజన్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. ఈ స్వచ్ఛమైన గాలిని పీల్చడం వల్ల ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, మెదడు పనితీరు మెరుగుపడుతుంది. దీనివల్ల రోజంతా ఉల్లాసంగా, తాజాగా ఉండవచ్చు. అంతేకాకుండా, ఈ సమయంలో మేల్కొంటే జీర్ణవ్యవస్థ పనితీరు బాగుంటుందని, శరీరంలో హార్మోన్ల సమతుల్యత పెరుగుతుందని వైద్యులు కూడా అంగీకరిస్తున్నారు. ఎవరైతే బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేస్తారో, వారికి మిగిలిన వారికంటే రోజూ 2 నుండి 3 గంటల అదనపు సమయం దొరుకుతుంది. ఈ సమయాన్ని ప్రణాళికాబద్ధంగా వాడుకోవడం వల్ల వృత్తిపరమైన పనుల్లో విజయం సాధించవచ్చు. ఇది మనలో ఒక తెలియని క్రమశిక్షణను అలవాటు చేస్తుంది. బ్రహ్మ ముహూర్తంలో మేల్కొనడం అనేది కేవలం ఒక ఆచారం మాత్రమే కాదు, అదొక పరిపూర్ణ జీవన విధానం. ప్రకృతితో కలిసి ప్రయాణించడం వల్ల శారీరక, మానసిక వికాసం కలుగుతుంది.

# రోజు ఒక్క గ్లాస్ తాగితే శరీరంలో వచ్చే మార్పులివే



బార్లీ నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థాలను తొలగించి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కిడ్నీలో రాళ్లను కరిగించడంలో, మధుమేహాన్ని నియంత్రించడంలో, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది మంచి పానీయమని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.ఎన్నో పోషకాలు, ఔషధ గుణాలు దాగున్న బార్లీ ఆరోగ్యానికి బాగా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా బార్లీ నీరు తాగటం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. శరీరంలో వేడిని తగ్గించడానికి ఇది సహజ సిద్ధమైన పానీయం.. అయితే.. పలు సమస్యలను నివారించేందుకు ఈ పానీయాన్ని ఇంట్లోనే తయారు చేసుకుని రెగ్యులర్ గా తాగొచ్చు.. బార్లీ గింజలు చూసేందుకు గోధుమల్లాగే ఉన్నా, వాటికంటే ఎక్కువ ప్రయోజనాలను అందిస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు..బార్లీ నీటిలో.. విటమిన్ బి కాంప్లెక్స్, ముఖ్యంగా ః6, ః12 వంటి విటమిన్లు ఉంటాయి. ఇంకా మెగ్నీషియం, పొటాషియం, ఐరన్ వంటి ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. అందుకే.. ఈ నీటిని తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.బార్లీ నీటిని క్రమం తప్పకుండా తాగడం వలన శరీరంలోని వ్యర్థ, విష పదార్థాలన్నీ బయటకు వెళ్లిపోతాయి. ఇది పెద్ద పేగును శుభ్రపరుస్తుంది. శరీరంలో వేడి ఎక్కువగా ఉండేవారు బార్లీ నీటిని తాగడం వల్ల వేడి తగ్గుతుంది. కడుపులో మంట, అసిడిటీ, గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం ఉన్నవారు బార్లీ నీటిని తాగితే మంచిది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మలబద్ధకంతో బాధపడేవారికి ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది. మధుమేహం ఉన్నవారు బార్లీ నీటిని నిత్యం తాగితే షుగర్ స్థాయిలు అదుపులో ఉంటాయి. చిన్న సైజులో ఉండే కిడ్నీ స్టోన్లు ఇట్టే కరిగిపోతాయి. బార్లీ గింజల నీటికి కిడ్నీలో రాళ్లను కరిగించే శక్తి ఉంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గాలంటే నిత్యం బార్లీ నీటిని తాగాలి. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంతో పాటు అధిక రక్తపోటును తగ్గించి గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మూత్రాశయ సమస్యలు కూడా బార్లీ నీటిని తాగడం వల్ల తగ్గుతాయి.అధిక బరువు తగ్గాలనుకునే వారు బార్లీ నీటిని నిత్యం ఉదయం, సాయంత్రం తాగాలి. ఇది శరీరంలో కొవ్వు ఏర్పడే అవకాశాన్ని తగ్గిస్తుంది. బార్లీలో బీటా గ్లూకాన్ అనే పదార్థం శరీరంలో ఉండే హానికరమైన విష పదార్థాలను, వ్యర్థాలను విసర్జన క్రియ ద్వారా బయటకు పంపిస్తుంది. పేగుల్ని శుభ్రపరచడంతో పాటు పెద్ద పేగులో వచ్చే క్యాన్సర్ రాకుండా నివారిస్తుంది. బార్లీ నీటిని తీసుకోవడం వల్ల మెరుగైన రక్త ప్రవాహంతో థ్రాంబోసిస్, హృదయ సంబంధ వ్యాధులు నివారించవచ్చు. బార్లీలోని ట్రిప్టోఫాన్ జీవక్రియ హృదయ సంబంధ రోగులకు తగిన చికిత్సలను అభివృద్ధి చేయడానికి కూడా ఉపయోగిస్తారు. బాలింతల్లో పాల ఉత్పత్తిని పెంచడంలోనూ బార్లీ నీరు సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు గ్యాస్, అసిడిటీ, కడుపులో మంట, అజీర్ణం వంటి సమస్యలను అదుపులో ఉంచుతాయి. బార్లీ నీటిని తయారు చేసుకోవడానికి, గుప్పెడు బార్లీ గింజలను ఒక లీటరు నీటిలో వేసి 10 నుంచి 20 నిమిషాల పాటు బాగా మరిగించాలి. గింజలు మెత్తగా మారి, వాటిలోని పోషకాలన్నీ నీటిలోకి చేరతాయి. ఆ తర్వాత నీటిని చల్లార్చి, గింజలను వడకట్టాలి. ఈ నీటిలో కొద్దిగా నిమ్మరసం లేదా ఒక టీ స్పూన్ తేనె కలుపుకొని నిత్యం తాగితే పలు అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇంకా పొడిగా కూడా చేసుకుని.. నీటిలో కలుపుకొని తాగొచ్చు..

## ఏ దేశంలో చికెన్ అధికంగా తింటారు



ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది భోజన ప్రియులు చికెన్ ఎంతో ఇష్టంగా తింటుంటారు. నేడు లక్షలాది మంది వివిధ రకాల చికెన్ వంటకాలను తింటున్నారు. అయితే మొత్తం ప్రపంచంలో అత్యధికంగా చికెన్ తినే దేశం ఏదో తెలుసా? పాకిస్తాన్, సౌదీ అరేబియా ఎక్కువగా చికెన్ తినే దేశాలలో అస్సలే లేవు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది భోజన ప్రియులు చికెన్ ఎంతో ఇష్టంగా తింటుంటారు. నేడు లక్షలాది మంది వివిధ రకాల చికెన్ వంటకాలను తింటున్నారు. అయితే మొత్తం ప్రపంచంలో అత్యధికంగా చికెన్ తినే దేశం ఏదో తెలుసా? పాకిస్తాన్, సౌదీ అరేబియా ఎక్కువగా చికెన్ తినే దేశాలలో అస్సలే లేవు. మరైతే ఏ దేశమో తెలుసా..ప్రపంచవ్యాప్తంగా చికెన్ అంటే కోడి మాంసం తినే వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ప్రజలు వివిధ రకాల చికెన్ వంటకాలను ఎంతో ఇష్టంగా తింటారు. వాటిలో బిర్యానీ, చికెన్ టిక్కా, చికెన్ ఫ్రై వంటి వివిధ రకాల వంటకాలు చాలా ప్రసిద్ధి చెందాయి. ప్రపంచంలో ఏ దేశం ఎక్కువగా చికెన్ తింటుందనే సందేహం మీకు ఎప్పుడైనా వచ్చిందా? ముస్లిం దేశాలలో చికెన్ ఎక్కువగా తింటారని చాలా మంది అనుకుంటారు. కానీ పాకిస్తాన్, సౌదీ అరేబియా, ఆఫ్ఘనిస్తాన్ వంటి ముస్లిం దేశాలలో చికెన్ అంత ఎక్కువగా తినరట. కానీ ప్రపంచంలోనే అత్యధికంగా చికెన్ తినే దేశం చైనా అని తాజా సర్వేలో తేలింది. 2022 వరల్డ్ పాపులేషన్ రివ్యూ నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధికంగా చికెన్ తినే దేశాలలో చైనా అగ్రస్థానంలో నిలిచింది. చైనా తర్వాత అత్యధికంగా చికెన్ తినే దేశం అమెరికా. పాకిస్తాన్‌లో ప్రతి వ్యక్తి సంవత్సరానికి దాదాపు 9 కిలోల చికెన్ తింటాడు. అదే చైనాలో అయితే ప్రతి వ్యక్తి దాదాపు 17 కిలోల చికెన్ తింటాడు.

## పళ్ల మధ్య గ్యాప్ ఉంటే అదృష్టమా..?



నవ్వినప్పుడు పళ్ల మధ్య ఖాళీ కనిపిస్తుందని చాలామంది మొహమాటపడతారు. ఆ ఖాళీని పూడ్చుకోవడానికి డెంటిస్టుల దగ్గర వేల రూపాయలు ఖర్చు పెడతారు. కానీ, జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. ఆ ఖాళీ మీ అందాన్ని తగ్గించే లోపం కాదు, మీ అదృష్టాన్ని పెంచే వరం. సాధారణంగా చాలా మంది తమ పళ్ల మధ్య ఖాళీలు ఉండటం వల్ల నవ్వడానికి ఇబ్బంది పడుతుంటారు. అది తమ అందాన్ని తగ్గిస్తుందని భావించి, డెంటిస్టుల చుట్టూ తిరుగుతూ క్లిప్పులు పెట్టించుకుంటారు. అయితే జ్యోతిష్య శాస్త్రం, సాముద్రిక శాస్త్రం ప్రకారం.. దంతాల మధ్య ఖాళీ ఉండటం అనేది లోపం కాదు.. అదొక గొప్ప వరం అని మీకు తెలుసా? ముఖ్యంగా మహిళల్లో ఈ లక్షణం ఉంటే వారు చాలా అదృష్టవంతులని శాస్త్రాలు చెబుతున్నాయి.

జ్యోతిష్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ముందు దంతాల మధ్య అంతరం ఉన్న అమ్మాయిలు చాలా తెలివైన వారు. వీరికి గ్రహణ శక్తి చాలా ఎక్కువ. ఎంతటి సంక్లిష్టమైన సమస్యనైనా చాలా చాకచక్యంగా పరిష్కరించగలరు. వీరి తెలివితేటలే సమాజంలో వీరికి ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెడతాయి. వృత్తిపరంగా వీరు తిరుగులేని విజయాన్ని సాధిస్తారు. ఏదైనా పనిని చేపడితే అది పూర్తయ్యే వరకు వదలని పట్టుదల వీరి సొంతం. అపజయాలు ఎదురైనా కుంగిపోకుండా, లక్ష్యం వైపు దూసుకుపోతారు. కార్యాలయాల్లో ఉన్నత పదవులు పొందే అవకాశం వీరికి ఎక్కువగా ఉంటుంది. ఆర్థిక పరంగా చూస్తే పళ్ల మధ్య ఖాళీని సంపదకు సంకేతంగా భావిస్తారు. పెళ్లికి ముందు పుట్టింట్లో సంతోషాన్ని నింపుతారు. పెళ్లి తర్వాత అత్తమామల ఇంట్లో అడుగుపెట్టగానే అక్కడ ఆర్థిక సమస్యలు తొలగిపోయి, ఐశ్వర్యం సిద్ధిస్తుందని నమ్ముతారు. వీరిని మహాలక్ష్మి అవతారంగా భావించవచ్చు.వీరి వాక్చాతుర్యం ఇతరులను సులభంగా ఆకట్టుకుంటుంది. తమ స్పష్టమైన ఆలోచనలను, అభిప్రాయాలను ఇతరులకు అర్థమయ్యేలా చెప్పడంలో వీరు దిట్ట. మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు వీరి విజయానికి ప్రధాన కారణం అవుతాయి. కుటుంబం, ఆరోగ్యం విషయంలో వీరు చాలా జాగ్రత్తగా ఉంటారు. తన భర్తను అర్థం చేసుకోవడంలో వీరు ఎప్పుడూ ముందుంటారు. దీనివల్ల కుటుంబంలో శాంతి, ప్రశాంతత నెలకొంటాయి. వీరు మితాహారాన్ని తీసుకుంటారని, తమ ఫిట్‌నెస్ విషయంలో చాలా శ్రద్ధ వహిస్తారని సాముద్రిక శాస్త్రం చెబుతోంది. మీ దంతాల మధ్య ఖాళీ ఉంటే అభద్రతా భావానికి గురికావాల్సిన అవసరం లేదు. శాస్త్రాల ప్రకారం.. అది మీ ఉన్నత వ్యక్తిత్వానికి, ఉజ్వల భవిష్యత్తుకు ఒక సంకేతం. కాబట్టి ఆ ఖాళీని చూసి గర్వపడండి.. మనస్ఫూర్తిగా నవ్వండి!

## నేచురల్ గ్లో కోసం ముల్తానీ మట్టి బెస్ట్ ఆప్షన్..

ప్రస్తుత కాలంలో మార్కెట్‌లో ఎన్నో క్రీములు అందుబాటులో ఉన్నాయి. అయితే సహజసిద్ధమైన పద్ధతుల్లో ముఖాన్ని మెరిపించుకోవాలని అనుకునేవారు ముందుగా ఆశ్రయించేది 'ముల్తానీ మట్టి'. తరతరాలుగా వస్తున్న ఈ బ్యూటీ సీక్రెట్ మొటిమలను తగ్గించడంలో, చర్మంపై ఉండే అదనపు నూనెను తొలగించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అందుకే చాలామంది దీనిని ఒక సంజీవనిలా భావిస్తుంటారు. అయితే, నాణేనికి రెండో వైపు ఉన్నట్లుగా.. ముల్తానీ మట్టి అందరికీ అమృతంలా పనిచేయదు. సరైన అవగాహన లేకుండా, చర్మ స్వభావాన్ని గుర్తించకుండా దీనిని వాడితే ముఖంపై లేనిపోని సమస్యలు కొనితెచ్చుకున్నట్లేనని సౌందర్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఇది చర్మానికి మేలు చేయడం పక్కన పెడితే, తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుంది. ఇది చర్మంపై పగుళ్లను కూడా కలిగిస్తుంది. సెన్సిటివ్ స్కిన్ లేదా సున్నితమైన చర్మ స్వభావం ఉన్నవారు ముల్తానీ మట్టిని నేరుగా ముఖానికి రాసుకోవడం ఏమాత్రం మంచిది కాదు. కొందరిలో ఇది తీవ్రమైన చికాకును, దురదను కలిగిస్తుంది. నేరుగా వాడే బదులు ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం లేదా నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం.సోరియాసిస్, తామర వంటి చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు ముల్తానీ మట్టి జోలికి వెళ్లకపోవడమే మంచిది. ఇది ఆ సమస్యలను మరింత తీవ్రం చేస్తుంది. అలాగే ముఖంపై చిన్నపాటి గాయాలు ఉన్నప్పుడు గానీ, ఏదైనా ఇన్ఫెక్షన్ సోకినప్పుడు గానీ దీనిని అప్లై చేయొద్దు. అలా చేయడం వల్ల బ్యాక్టీరియా లోపలికి వెళ్లి ఇన్ఫెక్షన్ ముఖం అంతా పాకే అవకాశం ఉంటుంది.ముల్తానీ మట్టిని వాడేటప్పుడు చర్మం మరీ పొడిబారకుండా ఉండాలంటే అందులో పాలు లేదా రోజ్ వాటర్ కలిపి వాడాలి. కేవలం వారానికి ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే దీనిని ఉపయోగించాలి.



మింట్ గ్రీన్ పవర్ లుక్‌లో ఈషా గుప్తా స్టన్స్. అభిమానులు దీనిని బాస్-లేడీ వైబ్స్ అని పిలుస్తారు

# రాజా సాబ్ బాక్సాఫీస్.. బుకింగ్స్ లో స్టన్నింగ్ రికార్డ్





ఈ సంక్రాంతి సీజన్ లో అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన సినిమా ఊహించని పరిస్థితుల నడుమ థియేటర్లలోకి వచ్చేసింది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ఈ చిత్రానికి సంబంధించి సోషల్ మీడియాలో నెలల తరబడి రకరకాల చర్చలు జరిగాయి. రిలీజ్ రోజున థియేటర్ల వద్ద వాతావరణం చూస్తే మాత్రం ఒక పెద్ద ఈవెంట్ జరుగుతున్నట్లు అనిపించింది. ప్రేక్షకులు ఎగబడటంతో బాక్సాఫీస్ వద్ద సందడి మొదలైంది. ?మారుతి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా టీజర్లు, పోస్టర్లతోనే ఒక రకమైన ఊపును తెచ్చింది. ప్రభాస్ ని ఒక కొత్త లుక్ లో చూడాలని ఫ్యాన్స్ ఆశపడ్డారు. ముఖ్యంగా హారర్ కామెడీ అనేసరికి ఫ్యామిలీ ఆడియన్స్ కూడా సినిమాపై ఒక కన్ను వేశారు. అయితే సినిమా బయటకు వచ్చిన తర్వాత వినిపిస్తున్న అభిప్రాయాలు రకరకాలుగా ఉన్నాయి. సాధారణంగా ఇలాంటి పెద్ద సినిమాలకి టాక్ తో పనిలేకుండా రన్ అవుతుంటాయి.?అసలు విషయానికి వస్తే.. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఒక రికార్డును క్రియేట్ చేసింది. ప్రముఖ టికెటింగ్ యాప్ బుక్ మై షో లో కేవలం మొదటి రోజే 10 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. 1 మిలియన్ నంబర్ తో ప్రభాస్ రేంజ్ ఏంటో మరోసారి క్లారిటీగా అర్థమవుతుందని చెప్పవచ్చు. టాక్ తో సంబంధం లేకుండా మాస్ సెంటర్లలో రెస్పాన్స్ గట్టిగా ఉంది. కింగ్ సైజ్ సెలబ్రేషన్స్ అంటూ మేకర్స్ కూడా ఈ విజయాన్ని ఎంజాయ్ చేస్తున్నారు.?నైజాం, సీడెడ్ వంటి ఏరియాల్లో ఓపెనింగ్స్ అదిరిపోయాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. చాలా చోట్ల థియేటర్లు హౌస్ ఫుల్ బోర్డులతో కనిపిస్తున్నాయి. రాజా సాబ్ విషయంలో జనాలు ప్రభాస్ ని స్క్రీన్ మీద చూసేందుకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకే వసూళ్ల పరంగా ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. ?పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాని చాలా గ్రాండ్ గా ప్రమోట్ చేసింది.ప్రొడక్షన్ వాల్యూస్ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకపోవడంతో కొన్ని విజువల్స్ ఆకట్టుకుంటున్నాయని తెలుస్తోంది. ప్రభాస్ గ్లామర్, మారుతి కామెడీ టైమింగ్ వంటి అంశాలు ఈ వసూళ్లకు ప్రధాన కారణమని ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు. సంక్రాంతి సెలవుల సీజన్ కావడంతో ఈ పికప్ ఇలాగే కొనసాగే అవకాశం కనిపిస్తోంది. ?మొత్తానికి రాజా సాబ్ డే వన్ బాక్సాఫీస్ దగ్గర తన సత్తా చాటుకుంది. టాక్ ఎలా ఉన్నా సరే.. రికార్డులు మాత్రం ప్రభాస్ ఖాతాలోకి చేరుతున్నాయి. రానున్న వీకెండ్ లో ఈ వసూళ్ల హవా ఎలా కొనసాగుతుందో చూడాలి.



స్లీక్ బ్లాక్‌లో రిధిమా పండిట్ స్టన్స్

# బన్నీతో సినిమా..స్టార్ డైరెక్టర్‌కు టఫ్ టాస్కే!



పుష్ప సినిమాతో బన్నీ పాన్ ఇండియా స్టార్‌ల జాబితాలో చేరిపోయాడు. ప్రభాస్ తరువాత ఈ స్థాయిలో బాక్సాఫీస్‌ని ఎన్టీఆర్, రామ్ చరణ్, మహేష్‌బాబు ప్రభావితం చేస్తారని అంతా ఊహించారు. కానీ వారిని వెనక్కి నెట్టి -పుష్ప 2-తో అసాధ్యం అన్న రికార్డుని సుసాధ్యం చేసి చూపించాడు. -పుష్ప 2- వరల్డ్ వైడ్‌గా వైల్డ్ ఫైర్‌ని చూపించి రూ.1600 కోట్లకు పైనే రాబట్టడంతో ప్రభాస్ తరువాత ఆ ఘనత సాధించిన సౌత్ స్టార్‌గా రికార్డు సొంతం చేసుకున్నాడు. పాన్ ఇండియా వైడ్‌గా -పుష్ప 2- బన్నీ చేసిన హంగామా అంతా ఇంత కాదు. దీంతో ఆయన తదుపరి సినిమాపై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి.-పుష్ప 2- వంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తరువాత అల్లు అర్జున్ పాన్ వరల్డ్ స్థాయి మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీతో బన్నీ తన 22వ ప్రాజెక్ట్‌ని ఇటీవలే మొదలు పెట్టాడు. -ూూ22శూ6- అనే వర్కింగ్ టైటిల్‌తో దీన్ని రూపొందిస్తున్నారు. హాలీవుడ్ సూపర్ హీరో తరహాలో సాగే ఈ మూవీకి హాలీవుడ్ టెక్నీషియన్స్ వర్క్ చేస్తున్నారు. బన్నీ సినిమాల్లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ మూవీని దర్శకుడు అట్లీ ఓ విజువల్ వండర్‌గా తెరపైకి తీసుకొస్తున్నారు.ఇదిలా ఉంటే దీని తరువాత బన్నీ ఎవరితో సినిమా చేయబోతున్నాడు అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలోనే పలువురు స్టార్ డైరెక్టర్ల పేర్లు వినిపించాయి. ఫైనల్‌గా లోకేష్ కనగరాజ్‌తో చేయబోతున్నాడని తెలుస్తోంది. మానగరం, ఖైదీ వంటి రియలిస్టిక్ సినిమాలతో దర్శకుడిగా లోకేష్ ప్రత్యేకతను చాటుకున్నాడు. ఆ తరువాత దళపతి విజయ్‌తో చేసిన -మాస్టర్- కొంత వరకు ఫరవాలేదు అనిపించినా -లియో- మాత్రం పూర్తిగా నిరాశపరిచింది. .

**ఇక -విక్రమ్- కమల్ కెరీర్ ని మళ్లీ ట్రాక్‌లోకి తీసుకొచ్చింది.**

అయితే సూపర్ స్టార్ రజనీకాంత్‌తో చేసిన -కూలీ- డిజాస్టర్ కావడంతో లోకేష్ పై తీవ్ర విమర్శలొచ్చాయి. దీంతో తన కెరీర్ ప్రశ్నార్థకంలో పడింది. ఇలాంటి సమయంలో అల్లు అర్జున్ - లోకేష్ కనగరాజ్‌కు చేయూతనిస్తున్నాడని, తనతో భారీ పాన్ ఇండియా మూవీకి శ్రీకారం చుడుతున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుందని, షూటింగ్ కూడా వెంటనే మొదలవుతుందని ఇన్ సైడ్ టాక్. ఇదే నిజమైతే లోకేష్ కనగరాజ్ కెరీర్‌లోనే ఇది అతిపెద్ద ప్రాజెక్ట్‌గా నిలవనుంది.కష్టకాలంలో లోకేష్‌కు బన్నీ ఈ ప్రాజెక్ట్‌తో అండగా నిలిచే అవకాశం ఉందని వార్తలు షికారు చేస్తున్న నేపథ్యంలో నెట్టింట ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తే లోకేష్ కనగరాజ్‌కు ఈ ప్రాజెక్ట్ టఫ్ టాస్కేనని అయితే దాన్ని కరెక్ట్‌గా యూజ్ చేసుకుని అల్లు అర్జున్ ప్యాషన్, క్యారెక్టర్ కోసం శ్రమించే తత్వాన్ని దృష్టిలో పెట్టుకుని లోకేష్ బలమైన కథని ఎంచుకుంటే మంచిదని, ఇప్పటి వరకు చేసిన తప్పులని మళ్లీ పునరావృతం చేయకుండా ఓ బ్లాక్‌బస్టర్ మూవీని అందించి బన్నీ నమ్మకాన్ని నిజం చేయాలని అంతా కోరుకుంటున్నారు. -పుష్ప 2- తరువాత ఐకాన్ స్టార్ తన పంథా మార్చుకున్నాడు. ప్రతీదీ హైలో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నాడు.